




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 262 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 29 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 262 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 29 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే...

## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం

- కడపలో టీడీపీ మహానాడు
- రెండోరోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవం
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు
- చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన వర్ల రామయ్య
- పోలవరం గురించి మాట్లాడిన చంద్రబాబు
- తెలంగాణలో ప్రాజెక్టులు నిర్మిస్తే తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదని వెల్లడి

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

- 2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు
- వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది
- నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల
- సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం
- కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు
- సమయానికి చెల్లిస్తే వడ్డీలో అదనపు రాయితీ



వివరాలు 2లో..

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ: కీలక కమాండర్‌ను హతమార్చినట్లు నెతన్యాహూ ప్రకటన

- హమాస్ గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్ హతం
- ఇజ్రాయెల్ సైన్యం దాడిలో మృతి చెందినట్లు ప్రధాని నెతన్యాహు వెల్లడి
- మే 14న జరిగిన వైమానిక దాడిలోనే తీవ్ర గాయాలు
- ఖాన్ యూనిస్‌లోని ఆసుపత్రి కింద భూగర్భ స్థావరంలో లక్ష్యంగా దాడి
- ఇజ్రాయెల్ పార్లమెంటులో నెతన్యాహు అధికారిక ప్రకటన




వివరాలు 2లో..

## ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ ప్రకటన

- ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- మే 26 రాయలసీమలో ప్రవేశం
- మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ
- అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
- రాష్ట్ర ప్రజలకు ఉపశమనం, వర్షాకాలం ఆరంభం

ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమ నం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్ర మంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ

వివరాలు 2లో..



## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు

- సీఎం చంద్రబాబును ఉద్దేశించి మాజీ మంత్రి మరోసారి సంచలన వ్యాఖ్యలు
- ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్న పేర్నినాని
- చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని వ్యాఖ్య
- ఆ పాపాల వల్లే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని విమర్శ




వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని సీఎం చంద్రబాబును ఉద్దేశించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు చంద్రబాబును ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ గద్దె దించడం ఖాయమని అన్నారు. శిశుపాలుడి పాపాలు పెరిగినట్టు లెక్కకు మించి పాపాలు చేస్తున్నారని అన్నారు. చక్రవడ్డీతో సహా ఆ పాపాలకు పర్యవసానం దారుణాతి దారుణంగా అనుభవిస్తారని తెలిపారు.
ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని,

వివరాలు 2లో..

## మణిపూర్ లో వరుసగా మూడు భూకంపాలు

- చురాచాంద్‌పూర్‌లో అత్యధికంగా 5.2 తీవ్రతతో భూకంపం
- తెల్లవారుజామున 1:54 గంటలకు మొదటి భూకంపం నమోదు
- నోనెయ్ జిల్లాలో 2.5, చురాచాంద్‌పూర్‌లో మళ్లీ 3.9 తీవ్రతతో ప్రకంపనలు
- ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని తెలిపిన అధికారులు
- జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వివరాల వెల్లడి

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో బుధ వారం వరుస భూకంపాలు సంభవిం చాయి. స్వల్ప వ్యవధిలో మూడుసా ర్లు భూమి కంపించడం తో ప్రజలు కొంత ఆందోళనకు గురయ్యారు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ)



వివరాలు 2లో..

## మూడు రోజుల పోలీసు కస్టడీకి నందిగం సురేశ

- నందిగం సురేశ్ ను మూడు రోజుల కస్టడీకి తీసుకున్న తుళ్లూరు పోలీసులు
- ఇసుకపల్లి రాజు కేసులో మాజీ ఎంపీ నందిగం సురేశ్ విచారణ
- సురేశ్ ను పోలీసు కస్టడీకి ఇచ్చిన మంగళగిరి కోర్టు
- గుంటూరు సబ్ జైలు నుంచి తుళ్లూరు పీఎస్‌కు నందిగం సురేశ్

టీడీపీ కార్యకర్త ఇసుకప ల్లి రాజు కు సంబంధిం చిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత, మాజీ ఎంపీ నంది గం సురేశ్ ను పోలీసులు ఈరోజు కస్టడీలోకి

వివరాలు 2లో..



## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు



వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాల దిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన

వివరాలు 2లో..

## రాజ్యసభకు కమల్ హాసన్

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు
- కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు
- ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు

ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జెండా.. అజెండా రెడీ

ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ సభ్యులే చివరకు పొలిటికల్ విలన్లుగా మారతారు. ఎందుకో తెలియదు కానీ దేశంలో అనేక ప్రాంతీయ పార్టీల్లో కుమారులు, కుమార్తెలు పార్టీని చీల్చిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి తీసుకుంటే నిన్న వైసీపీ, నేడు బీఆర్ఎస్ లు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. వైసీపీలో వైఎస్ షర్మిల తన సొంత సోదరుడు జగన్ కు వ్యతిరేకంగా పార్టీ పెట్టడం, తర్వాత దానిని వదిలేసి జాతీయ పార్టీ కాంగ్రెస్ లో చేరి జగన్ ఓటమికి మొన్నటి ఎన్నికల్లో కారణమయ్యారు. ఇప్పుడు కవిత కూడా పార్టీలో ఐడెంటిటీ కోసం గట్టి పోరాటం చేయాలనే నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అందుకే కల్వకుంట్ల కవిత వేరే పార్టీ పెట్టుకునేందుకు కూడా సిద్ధమయ్యారని తెలిసింది.

**కొత్త పార్టీ ఏర్పాటుకు...**

ఇప్పటికే ఎన్టీపీసీ బొగ్గు గనులకు సంబంధించి తెలంగాణ జాగృతితో వేరే విభాగాన్ని ఏర్పాటు చేయడం ద్వారా బీఆర్ఎస్ కు కవిత గట్టి షాక్ ఇచ్చినట్లయింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు తనకు కాని, తన అనుచరులకు గాని పదవులు ఇవ్వకపోవడాన్ని ఆమె తప్పుపడుతున్నారు. పార్టీ విజయం కోసం తాను ఎంత కష్టపడినా దానికి సరైన గుర్తింపు కనీసం తన తండ్రి గుర్తించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. భవిష్యత్ లోనూ పార్టీలో కేటీఆర్ చెప్పినట్లే అంతా జరుగుతుందని, తనను కేవలం పావుగా వాడుకునేందుకు చూస్తున్నారని కవిత బలంగా నమ్ముతున్నారు. అందుకే ఆమె ప్రత్యేకంగా పార్టీ పెట్టుకోవాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతుంది.

**కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ...**

కేసీఆర్ ఫోన్ చేసినప్పటికీ కవిత సరిగా రెస్పాన్స్ చేయకపోవడంతో దీనికి మరింత బలం చేకూరుతుంది. జూన్ రెండో తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా కొత్త పార్టీని ప్రకటించి నేరుగా ప్రజల్లోకి వెళ్లాలన్నది కవిత ప్లాన్ గా ఉంది. అవసరమైతే తెలంగాణ వ్యాప్తంగా కేటీఆర్ కంటే ముందుగా పాదయాత్ర చేయాలని కూడా కవిత రెడీ అవుతున్నట్లు తెలిసింది. సామాజిక తెలంగాణ నినాదంతో జనంలోకి వెళ్లి వేరు కుంపటి పెట్టుకోవాలని కవిత డిసైడ్ అయ్యారంటున్నారు. కొత్త పార్టీకి సంబంధించిన జెండా.. అజెండా లు కూడా సిద్ధమవుతున్నట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. కవిత వేరు కుంపటి పెడితే అది బీఆర్ఎస్ కు నష్టం చేకూరుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

**రాజీ ప్రయత్నాలు విఫలం...**

కొత్త పార్టీ దిశగా కల్వకుంట్ల కవిత అడుగులు వేస్తున్నారు. జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన ఖాయమని తెలంగాణ జాగృతి నేతలు బహిరంగంగానే చెబుతన్నారు.కేసీఆర్ తనకు దగ్గర వారితో కవిత వద్దకు రాజీ కోసం చేసిన ప్రయత్నాలు, చర్చలు విఫలం అయినట్లు తెలిసింది. ఇప్పటికే పలు కమిటీలను ఏర్పాటు చేసుకున్న కవిత వరుసగా జాగృతి నేతలతో కవిత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బహుజన సామాజిక తెలంగాణ పేరిట కొత్త పార్టీ పెట్టడానికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తుండటంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్రమత్తమయ్యారు. అయితే తనకు బీఆర్ఎస్ లో ఏ రకమైన పదవి ఇస్తారని? తన వారికి ఎలాంటి పదవులు ఇస్తారంటూ కవిత ప్రశ్నించినట్లు తెలిసింది.

# ఏపీ, తెలంగాణ రెండు నాకు సమానమే...

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.

**కార్యకర్తలే పార్టీకి బలం, బలగం**

ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

**శాంతిభద్రతల పరిరక్షణ - గంజాయిపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు. "శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

**రాయలసీమ సస్యశ్యామలం - జలవనరుల అభివృద్ధి**

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు

ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

## గాజాలో హమాస్‌కు మరో దెబ్బ: కీలక కమాండర్‌ను
# హతమార్చినట్లు నెతన్యాహూ ప్రకటన

హమాస్ సాయుధ బృందానికి చెందిన గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వార్‌ను తమ సైన్యం హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు బుధవారం ప్రకటించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన క్నెసెట్‌లో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. "మేము ముహమ్మద్ సిన్వార్‌ను మట్టుబెట్టాం" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ నెల మే 14న ఇజ్రాయెల్ జరిపిన ఒక భారీ వైమానిక దాడిలో ముహమ్మద్ సిన్వార్ తీవ్రంగా గాయపడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఆ దాడిలో అతను మరణించాడా లేదా అనే విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెంటనే ధృవీకరించలేకపోయాయి. ఖాన్ యూనిస్‌లోని యూరోపియన్ హాస్పిటల్ కింద హమాస్ ఉపయోగించుకుంటున్న ఒక భూగర్భ కమాండ్ సెంటర్‌పై మే 14న ఇజ్రాయెల్ దళాలు కచ్చితమైన డ్రోన్ దాడి జరిపాయి. ఈ దాడిలోనే ముహమ్మద్ సిన్వార్ గాయపడినట్లు తెలిసింది.ముహమ్మద్ సిన్వార్, గాజాలో మిగిలి ఉన్న హమాస్ అగ్రశ్రేణి కమాండర్లలో ఒకరిగా భావిస్తున్నారు. ఇతను గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్ సైన్యంతో జరిగిన ఘర్షణలో మరణించిన హమాస్ మాజీ చీఫ్ యాహ్యా సిన్వార్ సోదరుడు.యూరోపియన్ హాస్పిటల్ కింద ఉన్న సొరంగం ద్వారా హమాస్ స్థావరానికి దారితీస్తున్న దృశ్యాలతో కూడిన ఒక వీడియోను కూడా ఇజ్రాయెల్ సైన్యం గతంలో విడుదల చేసింది. ఈ రహస్య స్థావరం నుంచే హమాస్ కార్యకలాపాలు నిర్వహిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది.

# ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ నుంచి పెద్దాయన కాళ్ల వద్దకు చేరిన పెద్ద కోవర్టు అని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని, ఆ పాపాల వల్లనే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని అన్నారు. రేపో మాపో సీఎం కుర్చీలోంచి కూడా లాగేసే రోజు వస్తుందని తెలిపారు. టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగానే పల్నాడులో జంట హత్యలు జరిగాయని పేర్నినాని చెప్పారు. కేసులో దుర్మార్గంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారని దుయ్యబట్టారు. టీడీపీ వాళ్లు చంపుకుని వైసీపీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.

# మూడు రోజుల పోలీసు కస్టడీకి నందిగం సురేశ్

- మొదటి పేజీ తరువాయి

తీసుకున్నా రు. మంగళగిరి కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం, తుళ్లూరు పోలీసులు ఆయనను మూడు రోజుల పాటు తమ కస్టడీలో ఉంచుకుని విచారించనున్నారు.గుంటూరు జిల్లా సబ్ జైలులో రిమాండులో ఉన్న నందిగం సురేశ్ ను విచారణ నిమిత్తం తుళ్లూరు పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాబోయే మూడు రోజుల పాటు లోతుగా ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. నందిగం సురేశ్ ను మే 18వ తేదీ సాయంత్రం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం, న్యాయమూర్తి ఆయనకు జూన్ 2వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, గతంలో ఓ మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ మూడు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఇటీవలే ఆయన ఆ కేసులో బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- మొదటి పేజీ తరువాయి

ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాజ్యసభకు కమల్ హాసన్

- మొదటి పేజీ తరువాయి

వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం.

**దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు.**

2024 లోక్‌సభ ఎన్నికలలో డీఎంకే - ఎంఎన్ఎం మధ్య అంగీకారం

2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే - ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.

**2018లో మక్కల్ నీది మయ్యమ్ పార్టీ స్థాపన**

కమల్ హాసన్ 2018, ఫిబ్రవరి 21న మక్కల్ నీది మయ్యమ్ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అయితే, అప్పటి నుంచి ఎంఎన్ఎం పార్టీ ఎన్నో ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రభావం మాత్రం చూపలేకపోయింది. ఇక, 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీ పోటీ చేసినా, విజయం దక్కలేదు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా 3.72 శాతం ఓట్ల వాటా సాధించింది.

# మణిపూర్ లో వరుసగా మూడు భూకంపాలు

- మొదటి పేజీ తరువాయి

తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం తెల్లవారుజా మున 1:54 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మొదటి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. ఇది ఈరోజు సంభవించిన భూకంపాల్లోకెల్లా శక్తివంతమైనది.

ఆ తర్వాత, తెల్లవారుజామున 2:26 గంటలకు నోనెయ్ జిల్లాలో రెండోసారి భూమి కంపించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.5గా నమోదైంది. అనంతరం, ఉదయం 10:23 గంటలకు చురాచాంద్‌పూర్ జిల్లాలో మరోసారి భూమి కంపించింది. ఈసారి భూకంప తీవ్రత 3.9గా నమోదైందని జాతీయ భూకంప అధ్యయన కేంద్రం పేర్కొంది.

వరుస భూ ప్రకంపనల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం, ఈ భూకంపాల వల్ల ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తులకు నష్టం వాటిల్లినట్లుగానీ నివేదికలు అందలేదని అధికారులు స్పష్టం చేశారు. దీంతో స్థానిక ప్రజలు, అధికార యంత్రాంగం ఊరట చెందారు.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచిన కేంద్రం

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది.

నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.

**వడ్డీ రాయితీ పథకం కొనసాగింపు**

కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది.

కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

దీని కింద రైతులు రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను 7% వడ్డీకే పొందవచ్చు. ఇందులో 1.5% ప్రభుత్వం రాయితీగా భరిస్తుంది. దీంతో రుణాలిచ్చే బ్యాంకులకు, సంస్థలకు భారం తగ్గుతుంది. అంతేకాకుండా, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3% ప్రోత్సాహక రాయితీ లభిస్తుంది. దీనివల్ల రైతులకు కేవలం 4% వడ్డీకే రుణం అందుబాటులోకి వస్తుంది. పశుసంవర్ధక లేదా మత్స్య పరిశ్రమ కోసం రుణాలు తీసుకునే వారికి రూ. 2 లక్షల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

# ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

- మొదటి పేజీ తరువాయి

ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ 4వ తేదీ ప్రాంతంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈసారి తొమ్మిది రోజులు ముందుగానే పలకరించడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇంత త్వరగా రుతుపవనాలు రావడం ఇదే తొలిసారని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అరేబియా సముద్రంలోని వాతావరణ పరిణామాలు, భూమధ్యరేఖ మీదుగా వీస్తున్న గాలులు బలపడటమే ఈ ముందస్తు రుతుపవనాలకు కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) విశ్లేషిస్తోంది. దేశవ్యాప్తంగా కూడా 2025లో రుతుపవనాల కదలిక వేగంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సకాల వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఈ వర్షాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు వరి నారు నాటుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో కనిపిస్తుండటం, వ్యవసాయ వర్గాల్లో నెలకొన్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



# దమ్ముంటే పట్టుకోండి చూద్దాం!!

## ఎమ్మెల్యే మాటను లెక్క చేయని వైనం-వేలం వద్దన్నా కొనసాగించే యత్నం

## తప్పు అని చెప్పినా వినకుండా జోరుగా అమ్మకాలు

## సుమారు 11 పైగా దుకాణాల్లో అక్రమంగా అమ్మకాలు

## కూటమి నేతల్లో కుమ్ములాట-ఎవరొచ్చినా తగ్గేదే లేదంటున్న అక్రమార్కులు

**వలేటివారిపాలెం పెన్ పవర్ మే 28**

దమ్ముంటే పట్టుకోండి చూద్దాం..! ఎవరొస్తారో రండి..? ఎవరొచ్చినా మేం మాత్రం తగ్గేదే లేదు. ఎవరు చెప్పినా వినేది లేదు.. మా పని మేము చేసుకుంటాం. దేవుడు లేడు.. దెయ్యం లేదు. మా ఇష్టం. మా ప్రభుత్వం. మే మింతే.. తగ్గేదే లేదంటున్నారు అయ్యవారి పల్లి గ్రామంలో మద్యం అమ్మే వ్యక్తులు.

**వివరాల్లోకి వెళ్తే...**

మండలంలో అయ్యవారిపల్లి గ్రామం లో బెల్ట్ షాపు నిర్వహించి మద్యం అమ్ముకునేందుకు ఈ నెల 21న బహిరంగ వేలంపాట నిర్వహించారు . మూడు రోజులు ముందుగానే ఊర్లో టాం..టాం.. ద్వారా ప్రజలకు తెలియ పరిచారు. ఎవరైనా బహిరంగ వేలం పాటలో పాల్గొని పాట పాడుకోవాలనుకునే వాళ్ళు 25 వేలు డిపాజిట్ కట్టి పాటలో పాల్గొని పాట పాడుకోవచ్చుని తెలిపినట్లు సమాచారం. ఈ పంచాయతీ కాస్త అటూ ఇటూ చేరి ఎమ్మెల్యే వద్దకు చేరింది . ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇలాంటి తప్పుడు పనులకు తాను సహకరించినని , ఇంకో సారి ఇలాంటి తప్పుడు పనులకు తన వద్దకు వస్తే సహించేది లేదని ఖారాఖండిగా ఎమ్మెల్యే చెప్పినట్టు కూటమి నేతలే చెపుతున్నారు.

అయినా సరే ఎమ్మెల్యే మాటను లెక్కచేయకుండా అయ్యవారిపల్లి గ్రామంలో సుమారుగా 11 మంది అక్రమంగా మధ్యాన్ని అమ్మకాలు జరుపుతున్నట్లు బుధవారం బట్టబయలైంది. అయినా సరే ఎవరు వస్తారో రండి ..? పట్టుకోండి చూద్దాం..! అన్న ధోరణిలో ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. గ్రామాల్లో మద్యం అమ్మకాలు మరియు వేలంపాటలు నిర్వహించి కొనసాగించడం నేరమని ఓ పక్క ప్రభుత్వం చెబుతున్నప్పటికీ , వాళ్ళు చేసేది తప్పుఅని తెలిసినా కూడా ఇటు ఎమ్మెల్యే మాటను అటు అధికారుల మాటను సైతం లెక్కచేయకుండా , గ్రామంలో వారి మాటే శాసనం అన్నట్టు అయ్యవారిపల్లి గ్రామంలో అక్రమార్కుల వ్యవహార శైలి నడుస్తుంది. ఓ పక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాల్లో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామని హెచ్చరించిన ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా అక్రమ మార్గంలో తెల్లారక ముందే ఈ మధ్యం అమ్మ కాలు జరుపుతున్నట్లు గ్రామస్తులే చెబుతున్నారు.

**మద్యం అమ్మకాలు ఆపాల్సిందే ...**

గ్రామంలో మద్యం అమ్మకాలు ఎవరు జరపొద్దని గ్రామంలో ఎవరైనా సరే మద్యం అమ్మకాలు జరిపితే సహించేది లేదని గ్రామస్థులు కొందరు మద్యం విక్రయదారులు హెచ్చరించారు. గ్రామంలో మద్యం అమ్మకం ద్వారా కొన్ని కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం అమ్మకాలు ఆపాల్సిందేనని గ్రామంలోకి మద్యం సరఫరా చేస్తున్న ఆటోను నిలుపుదల చేసినట్లు కూడా కొందరు చెబుతున్నారు. మళ్ళీ ఒక్క సారి ఎమ్మెల్యే స్పందించి అక్రమంగా మద్యం నిర్వహించే వారిపై చర్యలు తీసుకొని గ్రామంలోకి మద్యాన్ని రానివ్వకుండా ఆపాలని అమ్మకాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**దొరికితే తాట తీస్తాం...**

ఈ విషయం పై “” పెన్ పవర్”” ఎక్సైజ్ సిఐ వెంకట్రావు ని వివరణ కోరగా అయ్యవారిపల్లి గ్రామంలో వేలం పాట అనేది ఆపేసినట్లు చెప్పారు . అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు కూడా సమాచారం వచ్చింది . వారిని కట్టడి చేశాము. మళ్ళీ అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపి దొరికితే మాత్రం తాట తీస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెన్ పవర్ ప్రకాశం

## తెలుగుదేశం సైనికులకు

# పెద్ద పండుగ మహానాడు

- తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలనేది చంద్రబాబు ఆశయం
- ప్రజల సుఖశాంతుల ఆరోగ్యం కోసం పరితపించే వ్యక్తి సీఎం చంద్రబాబు
- యోగా తీర్మానం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన ఘటన
- విశాఖ వేదికగా జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం
- తెలుగు జాతి శక్తిగా మారాలంటే యోగా అవసరమని నమ్మిన చంద్రబాబు
- యోగాకు పుట్టినిల్లు భరతఖండమే
- ఋగ్వేదంలో యోగా ప్రస్తావన ఉంది
- యోగా దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది
- ఏడుపదుల వయసులో ఆరోగ్యవంతమైన వ్యక్తిగా చంద్రబాబు
- సీఎం చంద్రబాబు ఆరోగ్య రహస్యం యోగానే
- మహానాడు సభలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

తెలుగుదేశం పార్టీ సైనికులకు, కుటుంబ సభ్యులకు అతి పెద్ద పండుగ మహానాడుని, కడప గడ్డపై పెట్టిన మహానాడు చరిత్ర సృష్టించిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం కడపలో రెండవ రోజు మహానాడు సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు యోగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు ప్రజలందరూ ఉత్సవంలా, పండుగలా మహానాడు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగుజాతి మొత్తం ఆరాధించే వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతి ప్రగతి కోసం నిరంతరం పనిచేస్తూ, 47 ఏళ్ళు ప్రజా జీవితంలో నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, నిత్య కృషివలుడు, స్వర్ణాంధ్ర నిర్మాతగా చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ప్రేరణతో చంద్రబాబు మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు ఆశా కిరణం యువ నాయకుడు మంత్రి లోకేష్ అని పేర్కొన్నారు. రాజకీయ సభలో యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన పేర్కొన్నారు.

తెలుగుజాతి ఉన్నతంగా ఎదగాలి.. ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆరోగ్యవంతంగా ఉండాలని పరితపించే వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడన్నారు. యోగా ద్వారా మెరుగైన ఆరోగ్యం ఇస్తుందని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. యోగా మన భారతదేశంలోనే పుట్టిందని, 500 సంవత్సరాల క్రితం పుట్టి ఋగ్వేదంలో యోగాకు ప్రాముఖ్యత చాటుకుందన్నారు. దేశానికి యోగా ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిందన్నారు. యోగా అంటే తలకిందులుగా వేలాడి తపస్సు చేయడమో.. లేకపోతే గట్టిగా ఊపిరిని బిగపట్టి ఉండడమో కాదన్నారు. యోగా అంటే మన శరీరానికి, మన ఆత్మకు, మన మనసుకు అనుసంధానం చేసే ఒక ప్రక్రియ అన్నారు. యోగా అనేది సంస్కృతంలో యుజ్ అనేపదంద్వారా ఉద్భవించిందన్నారు. యుజ్ అనగా కనెక్షన్ ఒక మనిషి మెదడుకి, శరీరానికి, ప్రజలకు ప్రకృతికి మధ్య సంబంధాన్ని పటిష్టపరుచుకోవడమే ఈ యోగ ప్రక్రియలో భాగం అన్నారు. 2014 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగ డే నిర్వహించాలని ఇంటర్నేషనల్ యోగా డే గా జూన్ 21 నిర్వహించాలని ఒక ప్రతిపాదన పెడితే ప్రపంచ దేశాలన్నీ అంగీకరించాయన్నారు. జూన్ 21 ని ఇంటర్నేషనల్ యోగా డే గా పాటిస్తున్నామన్నారు. ఉత్తర ధ్రువం నుంచి చూసినప్పుడు పగటి కాలం ఎక్కువగా సంవత్సరంలో రెండు రోజులే ఉంటే ఆది జూన్ 21 నే పగలు ఎక్కువగా ఉండే రోజుగా గుర్తించబడిందని, ఆరోజునే యోగా ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అపారమైన నమ్మకంతో ప్రధానమంత్రి ఇంటర్నేషనల్ యోగాడే ని విశాఖపట్నంలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ఒక స్ఫూర్తిగా రగిల్చే గెలిచేలా జూన్ 21 వ తేదీన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నెలకొల్పే విధంగా ఐదు లక్షల మందితో సమక్షంలో యోగ విన్యాసనాలు చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ విన్యాసనాలు చేసే విధంగా ఒక ప్రణాళిక బద్ధంగా దాన్ని తీసుకెళుతున్నారని వివరించారు.యోగా అనేది ఒక వ్యక్తి సంబంధించింది కాదని, ఒక ప్రజా ఉద్యమంలా ముందుకెళ్తేనే బాగుంటుందన్నారు. తెలుగుజాతి ఉజ్వలంగా ఎదగాలంటే ఒక శక్తివంతమైన తెలుగుజాతిగా మారాలంటే ఒక చైతన్యవంతమైన ఒక మంచి ధైర్వంతమైన జాతిగా నిలవాలంటే యోగ ఉపయోగపడుతుందని నమ్మిన వ్యక్తి మన నాయకుడు నారా చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం కూడా లక్ష్యాలు పెట్టుకుని 2030 యోగంధ్రప్రదేశ్ అని టార్గెట్ పెట్టుకుని, 10 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో యోగాన్ని బోధించే విధంగా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. అలాగే 1000 కి పైగా ప్రైమరీ హెల్త్ సెంటర్లలో యోగ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తలంపుతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. లక్ష మంది యోగా శిక్షకులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ప్రతి ఉదయం సూర్య నమస్కారం చేసుకున్నట్లయితే ఆరోజు శక్తివంతంగా ఉంటుందని వెల్లడించారు. యోగా అనేది మన ఆరోగ్యం కోసం శక్తివంతమైన జాతికి నిర్మాణం కోసం కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు దీనికి కంకణబద్దులు కావాలన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తిగా, ఏడు పదుల వయసులో నిర్మలమైన మనసుతో చేసే పని ఏకాగ్రతతో శరీరంపై పట్టు ఉన్న వ్యక్తి శక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడిని చూస్తే మనకు కూడా ఒక వైబ్రేషన్ వస్తుంది ఆయన మాట్లాడిన, సంభాషణ కానీ ఆయన వ్యక్తిత్వం ఒక ప్రేరణ కలిగిస్తుందన్నారు. నిచ్చలమైన మనసు ఒక స్పష్టత కలిగిన ఆలోచనతో ఉన్నారంటే యోగా ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. అందుకే ఆయనకు అలాంటి శక్తి ఉందని ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని నెంబర్ 1 చేయడమే ఎన్ టి ఆర్‌కు ఘన నివాళి - జిల్లా కలెక్టర్







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, దేశ, ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే స్వర్గీయ నందమూరి తారక రామారావు కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, పిడిసిసి బ్యాంకు చైర్మన్ గా నియమితులైన డా. కామేపల్లి సీతారామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను, సినీ రంగ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి పథంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

# రిటైర్డ్ టీచర్ అర్జున్ ప్రకాశ్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసిన చైతన్య రెడ్డి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 28**

చంద్రశేఖరపురం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81 నుండి 1990-91 సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమమును నిర్వహించుచున్న సందర్భముగా ఆనాడు విద్యా బోధనలు నేర్పిన గురువు రిటైర్డ్ ఉపాధ్యాయులు అర్జున్ ప్రకాశ్ రెడ్డి ని ఒంగోలులోని వారి స్వగృహమునందు కలిసి ఆహ్వాన పత్రికను పూర్వ విద్యార్థులు చైతన్య రెడ్డి, గాదంశెట్టి సత్యనారాయణ, నజీర్ భాషా ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు తప్పనిసరిగా కార్యక్రమమునకు పాల్గొంటానని తెలియజేశారు.

## మహానాడులో పాల్గొన్న పొదిలి దేశం నాయకులు





**పొదిలి, పెన్ పవర్, మే 28**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లనేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న మహానాడు లో పొదిలి మండల దేశం నాయకులు పాల్గొన్నారు అలాగే మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని నాయకులు కలుసుకున్నారు అలాగే పార్టీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సహా పలువురు మంత్రులు ఇచ్చిన సలహాలను గమనించారు మహానాడులో పాల్గొన్న వారిలో పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, షేక్ మస్తాన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనారిటీ నాయకులు షేక్ రసూల్ మహమ్మద్, ఎస్ యాసిన్, షేక్ షబ్బీర్, ఎస్సీ విభాగపు నాయకులు జ్యోతి మల్లికార్జున తదితరులు ఉన్నారు

## మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, మే 28**

పొదిలి నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 102 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, కార్యాలయ మేనేజర్, అసిస్టెంట్ ఇంజనీర్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**పొదిలి, పెన్ పవర్, మే 28**


తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీకి చెందిన నాయకులు ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ఎండి గౌస్, ముల్లా రబ్బాని, ఎస్ మౌలాలి, వీరి శెట్టి సురేష్, జి సుబ్బారావు, మహిళా నాయకురాలు ఎస్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

# యోగాభ్యాసం అత్యుత్తమ జీవన మార్గం

### - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలో బుధవారం యోగా సాధన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న యోగాంధ్ర -2025 వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని యోగా గురువు సూచనలను అనుసరిస్తూ వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది రోజూ విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి ఒత్తిడిని తగ్గించడానికి యోగా అత్యంత సమర్థవంతమైన మార్గమని, యోగా అంటే కేవలం ఆసనాలే కాదని, శరీరం, మనసు మధ్య సమతుల్యం ఏర్పరిచే గొప్ప విన్యాసాలని, మన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుందని, ఏకాగ్రతన పెంచుటలో సాధనమన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మెరుగైన ఆయురారోగ్యాలు యోగా ఒక దినచర్యగా మారాలని సూచించారు. సమతుల ఆహారం, యోగాసనాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రస్తుత పరిస్థితులలో యోగా అత్యంత ప్రాధాన్యత సంచరించుకుందని, ప్రపంచ వ్యాప్తంగా యోగాను గుర్తించి ఆచరిస్తున్నారన్నారు. కావున యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నెల రోజులపాటు నిర్వహించనున్న ఈ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి జిల్లా;ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రజలు, యువత ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, టౌన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ - జిల్లా ఎస్పీ





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయం తిని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి.. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్టీఆర్ కళారంగంలో తన అద్భుతమైన ప్రతిభతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని, ఆయన పాత్రలు న్యాయం, ధర్మం, పరోపకారం వంటి విలువలను ప్రజల హృదయాల్లో నాటే విధంగా ఉండటం విశేషమన్నారు. సినిమా రంగంలో ఆయన సాధించిన విజయాలు, పౌరాణిక పాత్రలకు ఆయన ఇచ్చిన జీవం అద్భుతమన్నారు. భారతీయ చలనచిత్ర రంగానికి, ముఖ్యంగా తెలుగుభాషా ప్రేక్షకులకు అందించిన సేవలు అపూర్వమైనవినని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కూడా సేవలు అందించారని, రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు,ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఏఆర్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి

### - 104 నిర్వహణ సంస్థకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు సూచన



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ని నూతనముగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 104 రీజినల్ మేనేజర్ గా నిమితులయిన మహమ్మద్ కలీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాట్లాడుతూ 104 నిర్వహణ సంస్థ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలములో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వాహనములను ఎప్పటికి అప్పుడు రిపేరు చేసి వైద్యసేవలు అందించుటకు సిద్ధముగా ఉండాలని స్పష్టం చేసారు. ఏ మార్గం లో అయినా 104 వాహనమునకు రిపేరు ఉన్నచో పై అధికారులకు తెలిపి వెంటనే ఆ మార్గంలో మరొక వాహనం సిద్ధం చేసుకొని ఉంచుకోవాలని పేర్కొన్నారు. 104 వాహనంలో పనిచేయు సిబ్బంది అందరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రములో 104 జిల్లా మేనేజర్ షేక్ జిలాని, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్ డి. కోటేశ్వరరావు, బి. శ్రీకాంత్, ఆర్. సుబ్రహ్మణ్యం, షేక్ అక్రమ్ పాల్గొన్నారు. భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ షేక్ మహమ్మద్ కలీం బుధవారం మర్యాదపూర్వకంగా ఒంగోలు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ 104 లో వైద్య సేవల గురించి భవ్య ప్రతినిధులతో చర్చించారు. గ్రామాల్లో ప్రజానీకానికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.

# తెలుగుజాతి కీర్తి పతాక ఎన్ టి ఆర్

### - ఏపీ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 28**

ఒక రాముడు ఒక కృష్ణుడు భువి నవతరించిన రోజు, తెలుగుజాతి ఆత్మగౌరవం సగర్వంగా తల ఎత్తిన రోజు, తెలుగు జాతి గుండెల్లో పౌరుషాగ్ని రగిలించిన రోజు తెలుగువారి అన్న, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుట్టినరోజు అని ఏపీ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ అన్నారు. బుధవారం ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బాంచన్ దొర బానిసత్వానికి ఉప్పు పాతర వేసిన ఎన్ టి ఆర్ సదా స్ఫూర్తిదాయకులని అన్నారు. పేదల బతుకుల్లో రామరాజ్యం చూపిన పేదల దేవుడు, మోడు వారిన బ్రతుకుల్లో సంతోషం చిగురింపజేసిన తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన అమరుడు నందమూరి తారక రామారావు ఆదర్శనీయులని మండవ మురళీకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు చుంచు శేషయ్య, ఉలిచి గ్రామ టీడీపీ అధ్యక్షుడు చుంచు సింగయ్య, యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకట శేషయ్య, యర్రా అంజయ్య, మండవ సత్యనారాయణ, చుంచు రామాంజనేయులు, చుంచు లక్ష్మీనారాయణ, మన్నం హరిబాబు, కావూరి అశోక్, చోడవరపు శ్రీను, బోయిడీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి రెవెన్యూ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, మే 28**

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎం.వి కృష్ణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ షేక్ సాజిదా, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహోన్నతుడు ఎన్ టి ఆర్ -జిల్లా కలెక్టర్











**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో తెలుగు వారికి ఒక గుర్తింపు తీసుకురావడంలో గాని, పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకురావడంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషి తెలుగు ప్రజల మనస్సులో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని బుదవారం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండియన్ సినిమా రంగంలో తెలుగు సినిమా రంగానికి, తెలుగు బాషకు, తెలుగు సాంస్కృతిక రంగానికి మంచి గుర్తింపు రావడానికి, అలాగే పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తేవడంతో పాటు మండల వ్యవస్థ, 2 రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కుతుందన్నారు. మహిళా సాధికారత కోసం వారు తీసుకువచ్చిన స్వయం సహాయక సంఘాలు వ్యవస్థ దేశానికే ఒక మంచి ఉదాహరణగా పునాది వేసిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అబివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందంటే ఆనాడే నందమూరి తారక రామారావు మంచి పునాది వేశారని కలెక్టర్ అన్నారు. దేశంలో పేదరికంగా లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేలా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, ఈ రోజు అధికారికంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఒక కళాకారుడుగా, సినీ హీరోగా అనేక రకాల పౌరాణిక పాత్రలను పోషిస్తూ తెలుగు ప్రజల మనస్సులో చిరస్మరణీయుడుగా నిలిచిపోయిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. అలాగే రాజకీయ రంగ ప్రవేశం చేసి పరిపాలనలో తనకంటూ విశిష్టమైన గుర్తింపు తెచ్చుకుని పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజల వద్దకు పాలన తీసుకురావడం జరిగిందన్నారు. మండల వ్యవస్థ ను తీసుకురావడం, మద్యపాన నిషేధం, 2 రూపాయలకే కిలో బియ్యం, విద్య, వైద్య రంగంలో అనేక మార్పులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని,

## డి జి పి హరీష్ కుమార్ గుప్తా ఒంగోలు రాక







**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

విజయవాడ నుండి కడపకు వెళ్తూ మార్గమధ్యంలో ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయములోని పోలీస్ గెస్ట్ హౌస్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా విచ్చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపి తో పాటు ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా, అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదన రెడ్డి ఉన్నారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన హంగులతో అన్ని సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్ ను డిజిపి పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు,ఒంగోలు తాలూకా సిఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి,ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## సినీ రాజకీయ రంగంలో మకుటం లేని నేత ఎన్టీఆర్

**- పి డి సి సి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య**





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 28**

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాలలో నటించి మెప్పించిన ఏకైక నటుడు రాజకీయ రంగంలోకి ప్రవేశించి 9నెలలోనే సిఎం అయిన వెంటనే పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపిన దార్శనికుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన చైర్మన్ గా ఎన్నికైన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య పేర్కొన్నారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా గుంటూరు రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పుట్టినరోజు కేకు కట్ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఎన్టీఆర్ అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు రాజకీయ రంగ ప్రవేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నూతన శకం ఆరంభమైందన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పెన్షన్లు పంపిణీ, రెండు రూపాయల కిలో బియ్యం వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ మురళీకృష్ణ, పఠాన్ హనీఫ్ ఖాన్, కొమ్మూరి రవిచంద్ర, ముత్తన శ్రీనివాసరావు, రమేష్, కె. కుసుమ కుమారి, టి. అనంతమ్మ, టిడిపి కార్పొరేటర్లు అంబూరి శ్రీనివాసరావు, తిప్పరపల్లి రవితేజ (కిట్టు) షేక్ అమరుల్లా, కనుమూరి నారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ, పప్పు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో బీసీలకుఅవకాశాలు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే

*ఆస్తిలో మహిళలకు సమానహక్కు కల్పించింది టిడిపి నే*

*గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు*

*తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దిగంతాలకు వ్యాపింపచేసిన ఎన్టీఆర్*

*ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి*





**గిద్దలూరు పెన్ పవర్ మే 28**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారకరామారావు" 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాస్టాడుతూ బడుగుబలహీన వర్గాలకు, సామాజిక స్వేచ్ఛ, మహిళలకు ఆస్థిలో సమానత్వం, మహిళా సాధికారత, రాజకీయాల్లో బీసీలకు అవకాశాలు కల్పించి అన్నీ వర్గాల వారికీ సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే అని పేర్కొన్నారు కాకుండా రు 2 లకే బియ్యం అందించారని, ధోవతి చీరల పంపిణీ ఎన్టీఆర్ హయాంలోనే ప్రవేశపెట్టడటం జరిగిందన్నారు. అన్నిటికంటే ప్రజా పాలన వికేంద్రీకరణ లో భాగంగా మాండలిక వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల ముంగిటికే పాలన అందించారన్నారు . ఎన్టీఆర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సారథ్యంలో రాష్టం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందన్నారు. కార్యకర్తలే దేవుళ్ళని, సమాజమే దేవాలయం అని నమ్మిన పార్టీ టిడిపి నే అన్నారు , తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల దే కీలకపాత్ర అన్నారు పార్టీకోసం పని చేవారికి, పార్టీ జండా మోసేవారిని గుండెల్లో పెట్టకుంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, టీడీపీ సీనియర్ నాయకులు రాయప్రోలు సుబ్బారాయ శర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, పట్టణ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 30న జాబ్ మేళా

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సిఎస్డీ అండ్ ఈడబ్ల్యూ మహిళా ప్రాంగణంలో 10కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఈనెల 30వ తారీఖున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్ తెలియజేశారు. సంతనూతలపాడు నియోజకవర్గం, ప్రకాశం జిల్లాలో 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల పదవ తరగతి నుంచి పీ.జీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 రూపాయల నుండి 20,000 వరకు ఇవ్వబడుతుందని తెలియజేశారు. మరిన్ని వివరములకు ఎస్.కే బాషా 9963005209 నంబర్ ను సంప్రదించాలని తెలియజేశారు.

## జూన్ నెల 1న శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళు

**ఆరుపళ్ళ ఎద్దుల బండలాగుడు పందెం**





**గిద్దలూరు పెన్ పవర్ మే 28**

గిద్దలూరు మండలం ముండ్లపాడు గ్రామంలో వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవం జూన్ 1న వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ ఒక ప్రకటనలో తెలిపింది అదేరోజు మధ్యాహ్నం గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుమార్తాల సుబ్బారెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు . కాకుండా అమ్మవారి తిరుణసళ్ళు సందర్బంగా ఆరుపళ్ల విభాగం ఎద్దుల బండలాగుడు పందెం ఏర్పాటు చేస్తున్నట్లు ఇందుకు బహుమతుల గా

మొదటిబహుమతి :రు 30000 లు

రెండవబహుమతి : రు 25000 లు

మూడవబహుమతి :రు 20000

నాల్గవ బహుమతి :రు 15000లు

ఐదవ బహుమతి రు 10000 లు

ఆరవ బహుమతి రు 5000 లు గా నిర్ణయించినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

అలాగే ముండ్లపాడు గ్రామంలో జరుగు అంకాలమ్మ అమ్మవారి ఉత్సవంలో భక్తులు ప్రతిఒక్కరు పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృప కు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ఆప్రకటనలో కోరారు.

## ఎన్టీఆర్ ఆదర్శప్రాయుడు

**రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి గునుపూడి భాస్కర్**

**పొదిలి, పెన్ పవర్, మే 28**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అందరికీ ఆదర్శప్రాయులని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ చెప్పారు బుధవారం నాడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులు నందమూరి తారక రామారావుగా ఆయన అభివర్ణించారు ఎన్టీ రామారావు భౌతికంగా మరణించినప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని భాస్కర్ చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ ఎంపీటీసీ నరసింహారావు, దేశం పార్టీ ఎస్సీ నాయకులు జ్యోతి మల్లికార్జున, మైనారిటీ నాయకులు షేక్ రసూల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మనబ్రోలులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 28**

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి తేళ్ల మనోజ్ కుమార్, గ్రామ టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు.. సంతనూతలపాడు నియోజకవర్గ రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు రాజారావు, క్లస్టర్ ఇంచార్జ్ ఈదర కృష్ణారావు, మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు, యూనిట్ ఇంచార్జ్ పాండురంగారావు, కో యూనిట్ ఇంచార్జ్ ఈదర అమర్, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బేగ్, ముప్పవరపు అభిరామ్, బాపట్ల ఎస్టీ సెల్ కార్యదర్శి మిర్యాల రమణ, ఎస్సీ నాయకులు స్వర్ణ కిషోర్ బాబు, పార్లమెంటు మైనార్టీ సెల్ కార్యదర్శి ఇస్మాయిల్, గండు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి దేవస్థానమునకు ఉత్సవ విగ్రహాలు బహుకరణ

**స్వామివారి సేవకుడు రామమూర్తికి అందజేసిన భక్తురాలు జయమ్మ**





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 28**

చంద్రశేఖరపురం మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల నాదస్వామి(తిరుమల కొండ) దేవస్థానమునకు జేష్ట మాసం ఆరంభం శుభ ముహూర్తం రోజున జేష్ట మాసం స్వామివారికి విశిష్టమైన మాసం సందర్భంగా అయ్యలూరివారిపల్లి గ్రామమునకు చెందిన పత్తి పెద్ద వెలుగొండయ్య జ్ఞాపకార్థం ధర్మపత్ని జయమ్మ స్వామివారికి సంబంధించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ తిరుమలనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను బహుకరించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దల సమక్షంలో స్వామి వారి సేవకుడు రామమూర్తికి అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమలనాథస్వామి దేవస్థానమునకు ఉత్సవ విగ్రహాలను ఈరోజు ఇవ్వడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా స్వామి వారి సేవకుడు రామ్మూర్తి మరియు గ్రామ పెద్దలు ఆమెను అభినందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు స్వామివారి భక్తులు గంగిరెడ్డి రామచంద్రారెడ్డి, ముత్యాల వెంకట కొండారెడ్డి, గానుగపెంట నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పత్తి రవి, స్వప్న, గుర్రం నరేంద్ర, సిద్ధవటం రామయ్య, సావిత్రమ్మ, భైరవ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఒత్తిడి మాయం





**కొనకనమిట్ల పెన్ పవర్ మే 28**

యోగాతోనే శారీరక మానసిక ప్రశాంతత కలిగి,అనారోగ్య రుగ్మతలు దూరమవుతాయని ఎంపిడిఓ ఈశ్వరమ్మ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో రెండవ రోజు యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ...ఆధునిక సాంకేతిక యుగంలో మనిషికి మానసిక ప్రశాంతత కరువయ్యే పరిస్థితి నెలకొందన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక,శారీరక ఒత్తిడి అధిగమించి ఉల్లాసంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ సమయం దొరికినప్పుడల్లా యోగా ఆసనాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి శ్రీదేవి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో కందుకూరు తెలుగు తమ్ముళ్లు

## మహానాడులో ఎమ్మెల్యే ఇంటూరి ను కలిసిన తమ్ముళ్లు



















**కందుకూరు పెన్ పవర్, మే 28**

కడపలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం కు కందుకూరు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెల్లారు. మహానాడులో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ ను కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు యడ్లపల్లి సుబ్బారావు, షేక్ రఫీ మాట్లాడుతూ యుగ పురుషుడు, నట విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మహానాడు కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు యువ నాయకుడు ఇంటూరి నాగేశ్వరరావును కలిసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూనం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ వారే మహానాడు దారే

**మహానాడుకు తరలివెల్లిన టీడీపీలోని మన్నే, ఏరిక్షన్ బాబు గ్రూపుల నాయకులు**

**మహానాడుకు పోదామనుకుంటే ఎవరు పట్టించుకోలేదని కార్యకర్తల ఆవేదన**

**యర్రగొండపాలెంలోని రెండు టీడీపీలు కలిసేదేన్నడంటూ -తెలుగు తమ్ముళ్ల విమర్శలు**





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 28**

తెలుగుదేశం ప్రతి ఏటా జరుపుకునే పసుపు పండుగ మహానాడు,ఈ మహానాడు కు యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి టీడీపీ లోని రెండు గ్రూపులు వారి వారి అనుచరగణంతో తరలి వెళ్లడం ఎవరికి వారే మహానాడు దారే గా మారింది. ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి దాదాపు 20 వాహనాలలో ఆయన వర్గీయలు ఏకమై కలసి వెళ్లగ, నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఏరిక్షన్ బాబు వర్గం వారి నాయకులతో అదే రీతిగా తరలి వెళ్లారు. మన్నే రవీంద్ర ఎన్టీఆర్ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ, మహనీయుడు ఎన్టీఆర్ ఉన్నత ఆశయాలతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని. ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారాచంద్రబాబూనాయుడు పార్టీ ని గొప్ప స్థానంలో నిలిపారని, యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట దెబ్బ తిన్నదని, టీడీపీని ప్రాణపదంగా ప్రేమించే మనం తెలుగుదేశం పార్టీని కాపాడుకుందామని అన్నారు.

**జయర్రగొండపాలెం లోని రెండు టీడీపీలు కలిసేదెప్పుడు**

తెలుగుదేశంపార్టీ బీజేపీ, జనసేన లతో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వస్తే, యర్రగొండపాలెం లో మాత్రం గ్రూపు రాజకీయాలతో రెండు టీడీపీలు ఉండటం ఏమిటోనని కార్యకర్తలు మదనపడుతున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేసిన వారిని దూరంగా పెట్టడం, గ్రూపు రాజకీయాలు నడవడం ఎన్నాళ్ళని,మహానాడు పండుగ తర్వాత అయినా యర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీని ప్రక్షాలన చేయాలని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.

జమహానాడుకు పోలేక నిరాశపడ్డ కార్యకర్తలు...

పసుపు పండగ మహానాడుకు వెళ్లాలని,వక్తల ప్రసంగాలు వినాలని, రాష్ట్ర నాయకులని చూడాలని, ఆ పసుపు పండుగ లో విభిన్న వంటల రుచులు చూడాలని ఉవ్విలూరిన తెలుగుదేశం కార్యకర్తల ఆశలు నీరు గారాయి. అట్టహాసంగాజరుగుతున్న మహానాడుకు యర్రగొండపాలెం నియెజకవర్గంనుండి కార్యకర్తలు తరలివెళ్లేందుకు వాహనాల ఏర్పాటు జరుగుతుందని, మహానాడును తిలకించాలనే ఆశపడి,అమరావతి సందర్శనకు బస్సులను ఏర్పాటు చేసినట్లుగా ఏర్పాట్లు జరుగుతాయని అనుకుంటే. ఎవరి గ్రూపులు వారి కార్లలో వెళ్లి పోయారని, టీడీపీలోరెండు గ్రూపులు లేకుంటే అందరు భారీగా వెళ్లే వాళ్లమనేది కార్యకర్తల వాదన. కడపలోజరుగు మహానాడుకు తరలి వెళదాం పిలుపు తప్ప వాహనాలను పార్టీ తరుపున ఏర్పాటు చేయకపోవడంతో డబ్బున్న నాయకులే ఎవరికీ వారే మహానాడు దారేగా మారింది.

# వృద్ధాశ్రమానికి టీవీ, నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్

**సహాయం అందజేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబును అభినందించిన సంజీవిని వృద్ధాశ్రమం నిర్వాహకులు**




**కొమరోలు పెన్ పవర్ మే 28**

సంజీవని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల సౌకర్యార్థం కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు బుధవారం ఎల్జి టీవీ ,నిత్యావసర వస్తువులను అందజేశారు. బాదినేనిపల్లి గ్రామానికి చెందిన లుక్కు శరత్ బాబు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ స్థాపించి గత దశాబ్ద కాలంగా పేద, నిరుపేదలు, అనాధలు ,వృద్ధులు, వికలాంగులు, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్నారు .అందులో భాగంగా బుధవారం గిద్దలూరు లోని సంజీవిని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధుల సౌకర్యార్థం ఎల్జి టీవీ ని అందజేసినట్లుగా శరత్ బాబు తెలిపారు. టీవీతోపాటు 25 కిలోల బియ్యం తదితర నిత్యావసర వస్తువులను కూడా అందజేశారు. దీనితో సంజీవిని వృద్ధాశ్రమం నిర్వాహకులు రాజశేఖర్, ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు లుక్కు శరత్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రాజశేఖర్ ,దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు సుమన్, యేసు, రాజు, ప్రసన్నకుమార్ ,అర్జున్, మధుకర్ తదితరులు పాల్గొన్నట్లుగా శరత్ బాబు తెలిపారు.

# మహానాడులో కందుకూరు తెలుగు తమ్ముళ్ల జోరు









**కందుకూరు పెన్ పవర్, మే 28**

కడపలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం రెండో రోజు కూడా కందుకూరు తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. మహానాడులో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కందుకూరు నుండి మహానాడుకు వచ్చిన టిడిపి నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆప్యాయంగా పలకరించి అందరితో సరదాగా గడిపారు. మహానాడు వెళ్లిన వారిలో చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, జనిగర్ల నాగరాజు, వల్లమూడి సురేష్, యడ్లపల్లి సుబ్బారావు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, పొడపాటి మహేష్, ముచ్చు శ్రీనివాసరావు, పొడపాటి సుధాకర్, పువ్వాడి మౌనిక, మేడ మల్లికార్జున, దారం విజయ్, రాయపాటి శ్రీనివాసరావు, అత్తోట మధుబాబు, సాయి చందు నాయుడు, ఉన్నం వీరాస్వామి తదితరులు తరలి వెళ్లారు.

## తాటిచెర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గోదా రవి మృతిపై కొనసాగుతున్న దర్యాప్తు

రాజస్థాన్ లోడ్నీ ఆర్మీ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్న రవి.
సెలవు పై ఈనెల 25న స్వగ్రామానికి చేరుకున్న ఆర్మీ జవాన్ రవి.
భార్య బిడ్డలతో ఆనందంగా గడిపి నిద్రించి మరుసటి రోజు ఉదయం శవంగా మారిన గోదారవి.





**కొమరోలు పెన్ పవర్ మే 28**

కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గోదా రవి( 41) అనుమానాస్పద మృతి పై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్లుగా కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు. తాటిచెర్ల గ్రామానికి చెందిన గోదా రవి ఆర్మీలో చేరి విధులు నిర్వహిస్తున్నారు. ఆ మేరకు రవి రాజస్థాన్ ఆర్మీ బెటాలియన్లు విధులు నిర్వహిస్తున్నారు. రవి సెలవు పై ఈ నెల 25 తేదీ సోమవారం తాటిచెర్లకు చేరుకున్నారు. ఆరోజు రాత్రి భార్య బిడ్డలు, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి నిద్రించాడు. అయితే మరుసటి రోజు రవి నిద్ర లేవకపోవడంతో కుటుంబ సభ్యులు రవి వద్దకు వెళ్లి ఆయన నిద్రలేపేందుకు ప్రయత్నించారు. అయితే రవి విగత జీవిగా మారి ఉండటాన్ని గమనించిన భార్య బిడ్డలు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు, ఆవేదన గురయ్యారు. దీనితో రవి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రవి మృతి చెందిన సమాచారాన్ని కొమరోలు ఎస్సై నాగరాజుకు అందించారు. వెంటనే నాగరాజు తమ సిబ్బందితో తాటిచెర్లకు చేరుకుని గోదా రవి మృతదేహాన్ని పరిశీలించి వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో రవి ఇంటికి చేరారని, అప్పటి నుంచి రాత్రి నిద్రించేంతవరకు అందరం ఆనందంగా గడిపామని తెలిపారు. అయితే మరుసటి రోజు ఎంతసేపటికి రవి నిద్ర లేవకపోవడంతో తాము వెళ్లి ఆయనను నిద్రలేపేందుకు ప్రయత్నించమన్నారు. కానీ రవి కదలక మెదలక ఉండిపోవడంతో ఇరువు పొరుగు వారిని పిలువగా వారు వచ్చి పరిశీలించి రవి మృతి చెందినట్లుగా చెప్పారని రవి కుటుంబ సభ్యులు ఎస్సై నాగరాజుకు వివరించి బోరున విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని రవి మృతదేహానికి పంచనామ నిర్వహించారు .పోస్టుమార్టం నిమిత్తం రవి మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని రవి బంధువులకు అప్పగించారు. అయితే రవి గుండెపోటుతో మృతి చెంది ఉంటారని ఆయన కుటుంబ సభ్యులు వెల్లడిస్తుండగా, రవి మృతికి కారణాలు పోస్టుమార్టం నివేదికలో వెల్లడి కాగలవని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# జూన్ 1 నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ - జిల్లా కలెక్టర్ వెల్లడి




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో అందుకనుగుణంగా జిల్లాలో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు మండల పరిధిలోని చెరువుకొమ్ము పాలెంలో ఏర్పాటుచేసిన రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను, సరఫరా చేసిన స్టాక్ ను స్వయంగా పరిశీలించి, ఎంతమంది కార్డు దారులు వున్నారు , ఎంత రేషన్ సరఫరా చేసారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని తెలియచేయాలని రేషన్ షాపు డీలర్ ను ఆదేశించారు. అలాగే జిల్లా లో రేషన్ షాపుల వెరిఫికేషన్, ఆన్ లైన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా పౌర సరఫరా శాఖాధికారి ని ఆదేశించారు. రేషన్ షాపుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు తహసీల్దార్ మధుసూదనరావు, పౌర సరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో పాల్గొన్న గిద్దలూరు తెలుగుదేశం నాయకులు






**గిద్దలూరు పెన్ పవర్, మే 28**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి ,రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లనేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కడప గడపలో మూడు రోజులపాటు జరుగుతున్న మహానాడు లో గిద్దలూరు నియోజవర్గం నుండి తెలుగు దేశం నాయకులు ,కార్యకర్తలు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు . మహానాడులో గిద్దలూరు కార్యకర్తలు, నాయకులు సందడి చేశారు. వీరందరూ అధినేత దృష్టిలో పడ్డారు. ఈకార్యక్రానికి కార్యకర్తలు, నాయకులు వెళ్లేందుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కాకుండా కార్యకర్తలు , గ్రామస్తాయినాయకులు స్వచ్ఛందంగా వారి వారి వాహనాల్లో తరలి వెళ్లారు. గిద్దలూరు జెడ్పిటిటీసీ మధుసూదన్ యాదవ్, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య, కడియం శేషగిరి , జయరాం రెడ్డి, శివారెడ్డి, కోఆపరేట్ బ్యాంక్ చైర్మన్ బాలీశ్వరయ్య, రామచంద్రారెడ్డి లు పలువురు కార్యకర్తలు ఉన్నారు. మహానాడులో పలువురు మంత్రులను కలిశారు.

## 1 నుండి రేషన్ దుకాణాల వద్దనే సరుకుల పంపిణీ

– రేషన్ డీలర్లతో ఆర్ డి ఓ సమీక్ష సమావేశం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

ఎండియు వాహనాలు రద్దు అయిన దృష్ట్యా, జూన్ 1 నుండి పండుగ వాతావరణం కల్పించి, కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, 65 సం.లు దాటిన వృద్ధులకు, దివ్యాంగులకు డీలర్లు వారి ఇంటివద్దకే సరుకులు పంపిణీ చేయాలని ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు రెవెన్యూ డివిజన్ లోని అన్ని మండలాల చౌకధరల దుకాణముల డీలర్లతో కలెక్టరేట్ లో గల పిజిఆర్ఎస్ హాలు లో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండియు వాహనాలు రద్దు అయిన దృష్ట్యా, డీలర్లకు రేషన్ షాపుల నిర్వహణ, నిత్యావసర సరుకుల పంపిణీపై అవగాహన కల్పించారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 15 వ తేదీ వరకు రేషన్ షాపు వద్దనే కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, సాయంత్రం 4.00 గం.నుండి 8.00 గంటల వరకు పంపిణీ చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ ను లీగల్ మెట్రాలజీ వారిచే తనిఖీ చేయించుకొని ధ్రువీకరణ పత్రములు పొందాలని తెలియజేశారు.

## యుగపురుషుడు ఎన్.టి.ఆర్





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 28:**

విశ్వవిఖ్యాత నటసార్వ బౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు యుగపురుషుడని ఆంధ్రకేసరి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. బుధవారం స్థానిక ఏ.కె.యు. ప్రాంగణంలోని సమావేశపు హాలు నందు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఎన్.టి.ఆర్. 102 వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ తెలుగు వారి గుర్తింపు కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా, మాహిళలకు ఆస్తి హక్కు కల్పించిన నేతగా ఆయన ప్రత్యేక గుర్తింపును పొందారని అన్నారు. అంతేకాకుండా రాజుల చరిత్రలు మరచిపోవర్చునేమోగాని నందమూరి తారక రామారావు లాంటి మహనీయుల జీవిత చరిత్రను మరచి పోలేమని ఆయన కొనియాడారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు మాట్లడుతూ మనదేశం సినిమా ద్వారా 1949 సంవత్సరంలో సినీ రంగ ప్రవేశం చేసిన నందమూరి తారక రామారావు 300 పైగా చిత్రాలలో నటించి రాముడు, కృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు వంటి పాత్రలకు జీవం పోశారని అన్నారు. ఆనాటి రోజుల్లో మండల వ్యవస్థను ఏర్పాటు చేసి పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేసిన ఘనత ఆయనికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలమని, సి.డి.సి. డీన్ ప్రొఫెసర్ సోమశేఖర, సి.ఈ. డాక్టర్.కె.వి.ఎన్. రాజు తదితరులు యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వబౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి, తెలుగు ప్రజలకు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. ఈ సమావేశంలో బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# థియేటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



















**కందుకూరు పెన్ పవర్, మే 28**

పట్టణంలోని కోటేశ్వర, యువరాజ్ థియేటర్లను బుధవారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ఆకస్మరణ తనిఖీ చేశారు. థియేటర్ల లైసెన్నను అడిగి రెన్యువల్ చేయించుకున్నారా లేదా ఆరా తీశారు. థియేటర్లలో పొగ తాగరాదు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.థియేటర్లో ఎన్ని సీట్లు ఉన్నాయి ఎన్ని ఫ్యాన్లు ఉన్నాయి టికెట్ రేట్లు ఆన్లైన్లో టికెట్లు చేసే విధానం, లైటింగ్ విధానమును క్షుణ్ణంగా పరిశీలించారు. సీట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.టికెట్ ధరలను అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి ఎమర్జెన్సీ ద్వారం ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్యాంటీన్లో తినుబండారాలు ఎక్కడ తయారు చేస్తున్నారు వాటి ధరలను అడిగి ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు.స్వయంగా తినుబండారాలను రుచి చూశారు. అనంతరం సబ్ కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు అన్ని థియేటర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. థియేటర్లలో చెక్ లిస్టులో తయారుచేసి అన్ని పరిశీలిస్తున్నట్లు చెక్ లిస్టు వివరాలను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల వరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పుస్తకాలే మనకు మంచి స్నేహితులు

**చిన్న వయసులోనే పుస్తక పఠనం అలవర్చుకోవాలి**

**పుస్తక పఠనం తోనే విజ్ఞానం**

**గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలు.**

**గిద్దలూరు పెన్ పవర్ మే 28**

గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో బుధవారం నాడు పుస్తక పఠన పుస్తక ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పిల్లల కు పిన్నవస్సు నుంచే పుస్తక పఠనం అలవాటుచేయాలని పేర్కొన్నారు కానీ నేడు తల్లిదండ్రులు పుస్తకం పఠనం బదులుగా సెల్ ఫోన్ లను అలవాటు చేస్తున్నారని, ఇది ఆరోగ్య వంతమైన విధానం కాదన్నారు. పుస్తక పఠనం తోనే విజ్ఞాన సంపార్జన జరుగుతుందని. , గ్రంథాలయంలో దేశనాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు నీతికథల పుస్తకాలు సరళ భాషలో రామాయణ, భారత, భాగవత పుస్తకాలు, న్యూస్ పేపర్లు, రీసెర్చ్ కి పోటీపరిక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకుంటే కాలసినంత విజ్ఞానం పొందవచ్చన్నారు. వేసవి సెలవు నేపథ్యంలో విద్యార్థులు అంతర్జాలం చరవాలు వైపు వెళ్లకుండా పుస్తక పఠనం అలవర్చుకొని ప్రతి రోజు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు వెళ్లి కథల పుస్తకాలు దేశ నాయకుల జీవిత గాథలు దిన పత్రికలు చదువుతూ విజ్ఞానం పెంపొందించుకోవాలి గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని పుస్తకాలే మనకి మంచి స్నేహితులు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్. ప్రసన్న కుమారి విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి గారు ఉపాధ్యాయుడు పోలిరెడ్డి యువ ప్రగతి పథం వ్యవస్థా పకులు ఎస్.డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుక

## భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు







**కందుకూరు పెన్ పవర్, మే 28**

పట్టణంలో తెలుగుజాతి కీర్తి పతాకం, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి గారి వేడుకలు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు, నాయకులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. టపాసులు, భాణాసంచా కాల్చుతూ భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్, మాజీ పట్టణ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా బ్రతికున్నంత కాలం అన్న ఎన్టీఆర్ చిరస్మరణీయుడేనని కొనియాడారు. పేదలకు కూడు గుడ్డ రూపాయికే బియ్యం, తెలుగువారి ఆత్మగౌరవం అన్నీ అన్న నందమూరి తారక రామారావు పుణ్యమేనని తెలిపారు. కార్యక్రమం అనంతరం భారీగా తరలివచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, గోచిపాతుల మోషే, నాదెళ్ల వెంకట రమణయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, మహర్షి శ్రీను, గొంది నరసింహారావు, రూబీ, జియా, పొన్నగంటి వెంకట్రావు, మొదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చక్క కేశవరావు, చీదెళ్ళ వేణు పోకూరి రాంబాబు, మేడ మల్లికార్జున, వెంకట కృష్ణ, షేక్ మూస, మోసంగి ప్రసాద్, మంగపాటి శ్రీను, కిషోర్, మధిర మధు, కల్లూరి వెంకటేశ్వర్లు, బెల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మచ్చ మనోహర్, పొన్నగంటి వెంకటరావు, ఓరుగంటి రామ్మూర్తి, , పాలేటి కోటేశ్వరరావు, వలేటి వెంకటేశ్వర్లు ద్రాక్షాయిని పట్టణ, వార్డు అధ్యక్షులు, నాయకులు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనముగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 28**

చంద్రశేఖరపురం మండలంలోని కోవిలంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఘనముగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపాలెం గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బాలకేశవరెడ్డి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆనాడు చేసిన రెండు రూపాయల కిలో బియ్యం, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుబాటులో మండల వ్యవస్థ అనేక ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చి బడుగు బలహీన వర్గాల మేలుకు ఆయన చేసిన కృషి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచారన్నారు. అదే దారిలో నడుస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సేవలు అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, విద్యా కమిటీ చైర్మన్ బాల కాశయ్య, షేక్ అహ్మద్, గురువయ్య, రామయ్య, రావుల సూరి, మోసే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రెండవ రోజు ఉల్లాసంగాసాగిన యోగ ఆంధ్ర కార్యక్రమాలు

## కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు సాగిన యోగా శిక్షణ తరగతులు.

## పాల్గొన్న వివిధ శాఖల అధికారులు సిబ్బంది.









**కొమరోలు పెన్ పవర్ మే 28**

యోగ ఆంధ్ర ప్రోగ్రాం కార్యక్రమాల్లో భాగంగా కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రెండవ రోజు బుధవారం కూడా యోగా శిక్షణ కార్యక్రమాలు ఉల్లాసంగా సాగాయి. జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీ నుంచి కొమరోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షతన యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి .ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు యోగ ఆసనాలపై యోగా మాస్టర్లు జయరామయ్య, పొట్టి సుబ్బారావు తదితరులు శిక్షణ ఇస్తున్నారు. మొదటిరోజు మంగళవారం ఉత్సాహంగా, ఉల్లాసంగా శిక్షణా తరగతులు జరిగాయి. కాగా బుధవారం రెండవ రోజు కూడా శిక్షణా తరగతులు ఉల్లాసంగా సాగాయి. యోగా మాస్టర్లు వివిధ రకాల యోగ ఆసనాలను వేసి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఆ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది,,వీఆర్వోలు మండల పరిషత్ తాసిల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం ,విద్యుత్ శాఖ కార్యాలయం, సిబ్బంది అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణా తరగతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .శిక్షణా తరగతులు ఈ నెల 31 తేదీ వరకు కొనసాగునున్నాయని, అందువల్ల అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని యోగ ఆసనాలపై అవగాహన పొందాలని ఎంపీడీవో కోరారు.

# పర్చూరు-ఇంకొల్లు రహదారికి భూమి పూజ

### ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషితో రోడ్డుకు మహర్దశ పనులు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నేతలు ఎమ్మెల్యే ఏలూరికి ధన్యవాదాలు తెలిపిన నేతలు



**రిపోర్టర్ ఇంకొల్లు, పెన్ పవర్ మే 28**

పర్చూరు- ఇంకొల్లు పాత మద్రాస్ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గత వైసిపి పాలనలో రోడ్డు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం రోడ్డు నిర్మాణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోడ్డు నిర్మాణానికి 23.88 కోట్లు ప్రభుత్వం మంజూరు చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు మీద పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి చేసిన కృషిని కొనియాడారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషితో నిలిచిన రోడ్డు పనులను ప్రారంభమయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి కలిసి పనులు ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు పనులు నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల పక్షాన ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షంషుద్దీన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు పాలేరు రామకృష్ణ, బోడంపూడి సుబ్బారావు, బేతపూడి సురేష్, కృష్ణయ్య, గుంజి వెంకట్రావు, బోడావుల శివయ్య, శ్రీనివాసరావు, కొల్లూరి శివాజీ, చిలుకూరి శ్రీనివాసరావు, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**కావలి పెన్ పవర్- మే 28**

కావలి పట్టణంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సూచనల మేరకు కావలి టీడీపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ దివంగత నందమూరి తారకరామారావు 1982లో పార్టీ స్థాపించి, పేద ప్రజలకి సేవలు అందించడానికి కృషి చేశారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదం ద్వారా పేదవాళ్లకి ఆశ కల్పించారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజల ఆత్మగౌరవం పెరిగిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడానికి టీడీపీ నిత్యం కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ చరిత్రలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తాయన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా భవిష్యత్ లోనూ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఎన్టీఆర్ చేసిన సేవలను, తెలుగు సినీ పరిశ్రమకు అందించిన విశ్వ విఖ్యాతిని వారు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోట్లూరి శ్రీనివాసులు, యేగూరి చంద్రశేఖర్, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడుకు భారీ సంఖ్యలో తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 28**

కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపుమేరకు చంద్రశేఖరపురం మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు రెండో రోజు కూడా భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నికలలో విజయం సాధించి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి పేదల ప్రజల కోసం రెండు రూపాయల కిలోబియ్యంను ప్రవేశపెట్టి పేదల హృదయాల్లో చిరస్థాయిగా గుర్తింపు తెచ్చుకొన్న మహా నాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పరిపాలన తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ ది అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు స్వయం సహాయ సంఘాల వ్యవస్థ పేదల కోసం పలు సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చీప్ సొసైటీ జిల్లా అధ్యక్షులు తోడేటి గోపి, మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు చావా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జి యన్. సి. మాలకొండయ్య, లక్ష్మీదేవి, క్లస్టర్ ఇన్చార్జీలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, పోకల మాల్యాద్రి, వెంకట్రామయ్య తదితరులు తరలి వెళ్లారు. కోవిలంపాడు గ్రామంలో కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, ఖాజావలి, పెద్ద ఖాజావలి, షేక్ ఖలీల్ తదితరులు బయలుదేరారు.



# జిల్లాను సస్య శ్యామలం చేసే పథకాల అమలు పై దృష్టి సారించాలి

## - జల జీవన్ మిషన్ నోడల్ అధికారులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 28**

సవాళ్ళను అధిగమించి జిల్లాను సస్యశ్యామలం చేసేలా పథకాలను అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జలజీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నోడల్ అధికారులు వాగేష్ తివారీ, డా. దినేష్ కుమార్ పెరివాల్ చెప్పారు. జలజీవన్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు వచ్చిన వీరు జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియాతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ బాలశంకర రావు మాట్లాడుతూ ఐఐయం పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని నీటి వనరులు, నీటి పరీక్షా కేంద్రాలు, పైపు లైన్లు, కుళాయి కనెక్షన్ ల గురించి తెలియజేశారు. డోమా పిడి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితిని, వర్షపు నీటిని ఒడిసి పట్టిందుకు, భూగర్భ నీటి మట్టాన్ని, పచ్చదనాన్ని పెంచేందుకు, నీటి వనరుల మరమ్మతులకు చేపట్టిన చర్యలను వివరించారు. ఫారం పాండ్స్, కమ్యూనిటి వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, కందకాలు, సోక్ పిట్స్ తదితర నిర్మాణాల వలన కలిగిన ప్రయోజనాలను వివరించారు. జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. డోమా తో పాటు ఆర్ డబ్ల్యూ ఎస్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖల సిబ్బంది ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. గ్రౌండ్ వాటర్ డిడి విద్యాసాగర్ మాట్లాడుతూ 2023-24 నీటి సంవత్సరంలో జిల్లాలోని 12 మండలాలలోని 93. గ్రామాలను పరిమితికి మించి భూగర్భ జలాలను వాడినట్లుగా గుర్తించామన్నారు. అయితే జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యల వలన భూగర్భ నీటి మట్టం ఏడాదిలోనే సగటున 3 మీటర్లు పెరిగిందన్నారు. దీనిపై వాగేష్ తివారీ స్పందిస్తూ జిల్లాలోని క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించేందుకు ఈ నెల 29,30వ తేదీలలో గొట్టిపడియ ఇన్టేక్ వెల్ తో పాటు వివిధ ప్రాంతాలలో పర్యటిస్తామన్నారు. ఇందులో భాగంగా ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు ఉన్నత స్థాయిలో ఈ సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. భౌగోళిక పరిస్థితుల వలన సమస్యలు ఎదురవుతున్నా వాటిని సవాలుగా తీసుకుని సాగు, తాగు నీటి పరంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో డిపిఓ గొట్టిపాటి వెంకటనాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, ఇతర అధికారులు, థర్డ్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహానాడు 2వ రోజూ అదే ఉత్సాహం

### - పాల్గొన్న ఉమ్మడి ప్రకాశం నేతలు

**క్రైం రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మే 28**

కడప లో జరుగుతున్న మహానాడు -2025 కార్యక్రమంలో రెండో రోజూ ఉమ్మడి ప్రకాశంజిల్లా కు చెందిన మంత్రులు,శాసన సభ్యులు,ఇతర నేతలు అదే ఉత్సాహంతో పాల్గొన్నారు.








# యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం



**సీతారాంపురం పెన్ పవర్-మే 28**

స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం ఉదయం యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. వాళ్లకి యోగాలోని మేలుకోలు నేర్పించారు. రేపటినుండి సచివాలయం పరిధిలో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమంలో ప్రతి ఒక్క సచివాల సిబ్బంది పాల్గొని మరియు సచివాలయ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ తో అవగాహన కల్పించి శిక్షణా కార్యక్రమంలో పాల్గొని నోట్ కామ్ ఫొటోస్ సచివాలయం గ్రూపులో పోస్ట్ చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్. బ్యూటీ ఎంపీడీవో భార్గవి. ఏవో మరియు సచివాలయ సిబ్బంది స్టాఫ్ పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# కడప మహానాడు ప్రాంగణంలో మలిశెట్టికి ప్రశంసలు



**కావలి పెన్ పవర్ మే 28**

రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి మరియు మాజీ కావలి ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు పాదయాత్రలో లోకేష్ యువగడం పాదయాత్రలో కావలికి విచ్చేసిన సందర్భంగా కావలి పట్టణంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు కట్అవుట్లు వెల్కమ్ ద్వారాలను అప్పట్లో చూచి యువ నాయకుడు లోకేష్ శభాష్.... అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మరియు మలిశెట్టి వెంకటేశ్వర్లు ను ప్రత్యేకంగా అభినందించారు. ఏర్పాటు చేసిన తోరణాలను ఆయన ఎంతగానో అలరించాయి. అప్పటిలో ఆ విషయం కావలిలోనే కాకుండా జిల్లాలో సంచలనంగా ఉండడం గమర్నరం. అలాగే ప్రస్తుతం కడపలో జరుగుతున్న మహానాడు ప్రాంగణంలో లోకేష్ భారీ ఫ్లెక్సీలతో అక్కడ తెలుగుదేశం పార్టీ మంత్రులను నాయకులను కార్యకర్తలను అందర్నీ ఆకట్టుకోవడం విశేషం. కడపలో కూడా తెలుగుదేశం పార్టీ మంత్రులు, నాయకులు ఏర్పాటు చేసిన భారీ కటౌట్ లను చూసి మలిశెట్టిని అందరూ ప్రశంసించడం జరిగింది. కావలి పట్టణానికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఒక ప్రత్యేకత ఉందని అక్కడ మహానాడులో చర్చించుకోవడం విశేషం.

# నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి

**సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు.**



**కావలి పెన్ పవర్ - మే 28**

పట్టణంలో డైలీ పారిశుద్ధ్య కార్మికు లుగా పనులు చేస్తున్న వారికి 4 నెలలు జీతాలు చెల్లించాలని కోరుతూ బుధవారం సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణంలో డైలీ కార్మికులుగా పనులు చేస్తున్న వారికి నాలుగు నెలల జీతాలు ఇవ్వలేదని దీని వలన వారి కుటుంబాలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విరందరూ నిరుపేదలని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నారని వీరు కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలను ఫణంగా పెట్టి పనులు చేశారని వీరికి జీతాలు కూడా పెంచడం లేదని పనికి తగిన జీతాలు ఇవ్వడం లేదని తక్కువ జీతాలు ఇచ్చి ఎక్కువ పనులుచేయించడం ఇది ఎక్కడి న్యాయమని అన్నారు. మున్సిపల్ అధికారులు పనులు చేయించుకోవడం తప్ప వారికి జీతాలు పెంచే ఆలోచన చేయడం లేదని మరి తక్కువ జీతాలు ఇచ్చి పని ఎక్కువ చేయించడం ఇది చాలా అన్యాయమని అంతేకాకుండా కరోనా కష్ట కాలంలో పనులు చేసిన వారిని ఆప్కాస్ లో చేర్చడం లేదని, 60 సంవత్సరాల పేరుతో తొలగించిన కార్మికుల కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాల్సి ఉన్నా అలా జరగడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి రిటైర్డ్ అయిన వారి కుటుంబాలలో ఒకరిని పనుల్లో పెట్టుకోవాలని డైలీ కార్మికులకు నాలుగు నెలలు జీతాలతో పాటు ఆప్కాస్ లో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక శీనయ్య, బిరదల మహేష్, బాబు తోపాటు కార్మికులు పాల్గొన్నారు.

# డీలర్లు బాధ్యతగా పనిచేయాలి.

## జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల వద్దే సరుకులు పంపిణీ -తాహసిల్దార్ పి .శ్రావణ్ కుమార్

**కావలి రూరల్ - పెన్ పవర్ - మే 28.**

దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ప్రజలకు అందించే నిత్యవసర సరుకుల పంపిణీ మళ్లీ మొదటికి వచ్చింది. వైసిపి ప్రభుత్వం హయాంలో ఇంటి వద్దకే రేషన్ పేరుతో ఏర్పాటు చేసిన వాహనాలకు స్వస్తి పలికి..గతంలో మాదిరిగానే లబ్ధిదారులు ఇకనుంచి రేషన్ షాపుల వద్దకే వెళ్లి సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను జూన్ 1 వ తేదీ నుండి అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది అందులో భాగంగా కావలి మండల పరిధిలో ఉన్న చౌక దుకాణాల డీలర్లు తో బుధవారం తాహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ చౌక దుకాణాల డీలర్లు బాధ్యతగా పనిచేయాలని దుకాణాలు సక్రమంగా నిర్వహిస్తూ కార్డుదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించాలన్నారు. ప్రతి చౌక దుకాణం వద్ద తప్పకుండా స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ప్రతిరోజు స్టాక్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. చౌక దుకాణం నందు లీగల్ మెట్రాలజీ సర్టిఫికెట్ కాపీను అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు మీ షాపుకు వచ్చినప్పుడు కచ్చితంగా డీలర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. డీటీలు సకాలంలో చెల్లించాలన్నారు. 15



రోజులపాటు కార్డుదారులకు సరుకులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎండియు వాహనాలను ఆపరేటర్లను రద్దుచేసి తిరిగి పాత విధానాన్ని పునర్దించిందని డీలర్లు జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి



తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్ విజయమ్మ, డిప్యూటీ ఎమ్మార్వో వివి మురళీధర్ రాజు ,ఆర్ ఐ. మోహన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రావు ,మరియు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు.

**తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ తో కలసి పనిచేసే అదృష్టం నాకు కలిగింది.**

**కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్కూ భారతరత్న అవార్డు ప్రకటించాలి.**



**పెన్ పవర్ నెల్లూరు ప్రతినిధి మే 28**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భముగా, కోవూరు లోని చేజర్ల వేంకటేశ్వర రెడ్డి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడిగా,నిర్మాతగా,దర్శకుడిగా ఎవరూ సాధించలేనన్ని విజయాలు సాధించారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందారు అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు,రాజకీయాలకు కొత్త అయిన 40 సంవత్సరాల క్రితం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, నేడు దేశం అంతా అమలువతున్నాయంటే ,అదే ఆయన గొప్పతనం కు నిదర్శనం అన్నారు. పేద వాడికి కనీసావసరాలైన కుడు, గూడు , గుడ్డ ఇవ్వడమే నా సిద్ధాంతం అని చెప్పి, ఆచరణలో చూపించిన గొప్ప మానవతావాది. నేడు ప్రపంచ దేశాలు మాటడుతున్న ఆహారభద్రత ఆవశ్యకతను1982 లోనే గుర్తించిన మొట్టమొదటి నాయకుడు ఎన్టీఆర్.1983 వరకూ వరి అన్నం అనేది కొన్ని వర్గాలకు,కొన్ని ప్రాంతాలకు పరిమితమైన రోజుల్లో రూ 2 కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి పేదవాని ఆకలి తీర్చారు అని పేదవారి కోసం దేశంలోనే ప్రప్రథమంగా పక్కాఇల్లు కటించి ఇవ్వాడమే కాకుండా,ఇంజనీరింగ్,మెడికల్ కళాశాలలో ఉన్న క్యాపిటేషన్ ఫీజు విధానాన్ని రద్దు చేసి ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టి పేదవారు కూడా ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యే అవకాశం కల్పించారు అన్నారు. మహిళల కు ఆస్తిలో సమాన హక్కు కల్పించి,వారికి మరియు బిసిలకు స్థానిక సమస్థలల్లో రిజర్వేషన్లు కల్పించారు. తమిళనాడు కు త్రాగునీరు ఇచ్చే పథకం ను రైతులకు ఉపయోగపడే విధంగా మార్పులు చేసి,తెలుగుగంగ ప్రజాక్టు ను రూపొందించి, దానిలో భాగంగా సోమశిల ప్రాజెక్టు ను విస్తరించి,కండలేరు డ్యాం నిర్మించి నెల్లూరు జిల్లాల్లో 2.5 లక్షలు ఎకరాలకు సాగునీరు అందించిన రైతు భాంధవుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతికే కాకుండా దేశానికే ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు కి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ,ఆయన జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో పంతంగి రాము, కలికి సత్యనారాయణ రెడ్డి,ఇంటూరి విజయ్ కుమార్,ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి,కుక్కటి గోపాల్, దువ్వూరు రంగారెడ్డి, మహ్మద్, గోగ్రిపాటి నరసింహారావు, వేమయ్య,వేణుగోపాల్,పూల రాంబాబు,సోనగిరి బాబు, కలీల్, నారాయణ,కాకి భగవాన్,పుల్లూరు మధన్ మోహన్, తాళ్ళపాక లక్ష్మయ్య, చల్లా మురళి తదితరలు పాల్గొన్నారు.

# సినిమా థియేటర్లను పరిశీలించిన ఆర్డిఓ, తాహసిల్దార్

**టికెట్ల రేట్లు ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కన్నా ఎక్కువ అమ్మితే కఠిన చర్యలు**

**కూల్ డ్రింక్స్, స్నాక్స్, ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువ అమ్మకూడదు.**





**కావలి పెన్ పవర్ - మే 28**

కావలిలోని సినిమా థియేటర్లను బుధవారం ఆర్డిఓ వంశీకృష్ణ, తాహసిల్దార్ పి శ్రావణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కావలిలోని మానస, వెంకటేశ్వర, స్రవంతి థియేటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా థియేటర్ యొక్క లైసెన్సు ను చెక్ చేయడం జరిగిందన్నారు సీటింగ్ కెపాసిటీ ,క్యాంటీన్, పార్కింగ్ ప్లేస్, ఫైర్ ఎగ్జిట్ పరిశీలించడం జరిగిందన్నారు. క్యాంటీన్ లోని స్నాక్స్ రేట్లు పరిశీలించడం జరిగింది అన్నారు. టికెట్ల రేటును ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కన్నా ఎక్కువ అమ్మినచో కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా కూల్ డ్రింక్స్,స్నాక్స్ , వాటర్ బాటిల్స్ ఎంఆర్పి రేట్లు కన్నా ఎక్కువ అమ్మకూడదని ఆయన తెలిపారు. వీటిని అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**సీతారాంపురం పెన్ పవర్-మే 28**

స్థానిక తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు కలసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తర్వాత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ అమర్ రహే. అంటూ నినాదాలు చేశారు. మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్ మాట్లాడుతూ దివంగత నందమూరి తారక రామారావు గారు 1982 పార్టీ స్థాపించి పేద ప్రజలకు సేవలు అందించడానికి కృషి చేశారన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి విడిగా రమేష్ మాట్లాడుతూ. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాళ్ళకి ఆశ కల్పించారన్నారు తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజలు ఆత్మగౌరవం పెరిగిందన్నారు పేద బడుగు బలహీన వర్గాల సేవలందించడానికి టిడిపి పార్టీ నిత్యం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్. టిడిపి యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు. తోట ఏడుకొండలు. భాష తదితరులు పాల్గొన్నారు.



# వి ఎస్ యూలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**వెంకటాచలం, (పెన్ పవర్) మే 28**

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువుల మేరకు కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని సివి రామన్ సెమినార్ హాల్ నందు డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతిను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... నందమూరి తారక రామారావు కేవలం గొప్ప సినీనటుడిగా మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా, ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా నిలిచారు. ఆయన నాయకత్వం, త్యాగం, విశ్వాసం వంటి విలువలు యువతకు చిరస్మరణీయమైన ప్రేరణ. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని తిరిగి తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. అలాంటి మహానుభావుడిని మనం తరతరాలకూ స్మరించుకోవాలి" అని అన్నారు. నందమూరి తారక రామారావు జీవితాన్ని పరిశీలించినప్పుడు, సాధారణ కుటుంబం నుండి ప్రారంభమై, సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని, రాజకీయాలలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించిన మహనీయుడిగా ఆయన ప్రతిష్ఠ పెరిగింది. సమాజంలో సమానత్వం, న్యాయం, మరియు ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి. విద్యార్థులు ఆయన జీవితం నుంచి కార్యసిద్ధి కోసం పట్టుదల, సేవాభావం, నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలి," అని ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జీవితాన్ని గమనిస్తే, పట్టుదల, సంకల్పబలము, ప్రజల పట్ల ప్రేమ, మరియు పరిపూర్ణ నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతతో కూడిన వ్యక్తులుగా ఎదగాలి. ఎందుకంటే 'ఒక మంచి పౌరుడిగా మారడం' అనేది నేటి యువత ముందు ఉన్న గొప్ప లక్ష్యం." అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, %ıగజ్బూ% డైరెక్టర్ ఆచార్య అందే ప్రసాద్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆర్. మధుమతి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎన్ఓ గోపాల్, డాక్టర్ హనుమారెడ్డి , డాక్టర్ చెంచురెడ్డి , డాక్టర్ త్రివేణి , ఉప రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎస్. సాయిప్రసాద్ రెడ్డి , అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి. సుజయ్ కుమార్, అలాగే బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ టచ్ లోకి మరో ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయధ్య రామిరెడ్డి, మేడా రఘునాథరెడ్డి లు తాము పార్టీని వీడేది లేదని చెప్పారు. అయితే వైవీ తప్పించి మిగిలిన ఆరుగురిలో పరిమళ్ నత్వానీ పదవీ కాలం త్వరలోనే పూర్తవుతుంది. దీంతో మిగిలిన ఐదుగురిలో ఒకరిపై తెలుగుదేశం పార్టీ గురిపెట్టింది. వీరిలో ఒకరితో ఇప్పటికే టీడీపీలో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం అందుతుంది. రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో తిరిగి వారికే పదవి ఇస్తామని చెప్పడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి కీలక పదవి ఇస్తామని చెప్పడంతో ఆయన వైసీపీకి రాజీనామా చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

# మూడు మార్గాల్లో సీ ప్లేన్...

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా సీప్లేన్ సేవలను ప్రారంభించనుంది. దీని ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి దశలో అమరావతి, తిరుపతి, గండికోట నుంచి సేవలు మొదలుకానున్నాయి. ఈసీ ప్లేన్ ప్రయాణంతో పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లు అవుతుంది. తక్కువ ఖర్చుతో మారుమూల ప్రాంతాలకు విమాన సౌకర్యం కలగనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే ఛాన్స్ ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా విదేశీ పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఏపీలో పర్యాటక పాలసీ తెచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. అవి ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలో సీ ప్లేన్ అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో పడింది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా విమానాలుగాలిలో ఎగురుతాయి. అయితే ఈ సీ ప్లేన్ లు జలాశయంలో నీటిపై తేలియాడుతూ%% ఆపై నింగిలోకి ఎగిరి విహరించేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ దేశవ్యాప్తంగా 56 మార్గాల్లో సీ ప్లేన్ సేవలు అందించేందుకు టెండర్లు పిలిచింది. ఏపీలో 11 ప్రాంతాలను గుర్తించింది. వాటిలో ఎనిమిది ప్రాంతాల నుంచి సేవలు నడిపేందుకు టెక్నో ఫీజుబిలిటీ నివేదిక, డి పి ఆర్ తయారీకి టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో మొదటి దశలో మూడు చోట్ల సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ తొలి విడతకు సంబంధించి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డాం, గండికోట నుంచి సేవలు ప్రారంభించనున్నారు. అమరావతి తో పాటు గండికోట డిపిఆర్ బాధ్యతలను రైట్స్ సంస్థకు అప్పగించారు. తిరుపతి డిపిఆర్ బాధ్యతలను ఫీడ్బ్యాక్ హైవే సంస్థకు అప్పగించారు. ఆసక్తి ఉన్న సంస్థలతో అధికారులు చర్చలు కూడా జరుపుతున్నారు. అయితే మొత్తం 32 మార్గాలలో ఈ సీప్లేన్ రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో చేపట్టే మూడు మార్గాలకు దగ్గర్లో ఎయిర్పోర్టు ఉండడం విశేషం. సిప్లేన్ సేవలు సాధారణ విమాన సర్వీసులతో కలిపి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. విమాన ఖర్చుల కంటే తక్కువగా టిక్కెట్లు అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గత ఏడాది నవంబర్ 9న విజయవాడలోని పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం వరకు సిప్లేన్ ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలించిన సంగతి తెలిసిందే. ట్రయల్ రన్ లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రయాణం చేశారు. అది విజయవంతం కావడంతోనే కొత్తగా మూడు మార్గాల్లో సీ ప్లేన్ సేవలు ప్రారంభించేందుకు నిర్ణయించారు.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. వాట్సాప్ భాగస్వామ్యంతో అత్యవసర సమయాల్లో మహిళలు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. వాట్సాప్ కాల్, సాధారణ ఫోన్ కాల్ చేసినా బాధితులను వేగంగా గుర్తించి శక్తి టీమ్స్ సాయం చేస్తాయి.ఏపీలో మహిళల భద్రత కోసం “శక్తి వాట్సప్ నంబర్”ను ఏపీ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసినా స్పందించేలా వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చాయి.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను డీజీపీ హరీష్ గుప్తా మంగళవారం ప్రారంభించారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ భాగస్వామ్యంలో ఈ సేవల్ని ప్రారంభించారు.ఏపీ ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తీసుకొచ్చిన “శక్తి” యాప్‌కు ప్రజల నుంచి చక్కటి ఆదరణ లభించింది. ఈ క్రమంలో మహిళల భద్రత కోసంఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్” ఆధ్వర్యంలో శక్తి వాట్సప్ నంబర్ 79934 85111 అందుబాటులోకి తీసుకు వచ్చారు.మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శక్తి వాట్సప్ నంబర్ ను ప్రారంభించారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరుకు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు.24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని డీజీపీ వివరించారు. సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు విధిగా తమ మొబైల్ లో శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవాలని ఐజీ రాజకుమారి కోరారు

# తూర్పుగోదావరి జనసేనకు ఇచ్చేశారా...




**రాజమండ్రి, మే 28, పెన్ పవర్:** తూర్పుగోదావరి జిల్లా కాపు సామాజికవర్గం నేతలు టీడీపీలో ఉంటే వారికి భవిష్యత్ లోనూ పదవులు కష్టమేనా? అంటే అవుననే అనిపిస్తుంది. ఎందుకంటే తూర్పు గోదావరి జిల్లాలో కాపు సామాజికవర్గానికి చెందిన టీడీపీ నేతలకు ఈసారి కేబినెట్ లో స్థానం దక్కలేదు. కాపులు అంటే జనసేన అని ముద్రపడిపోయింది. దీంతో గత కొన్ని దశాబ్దాలుగా టీడీపీ కోసం పనిచేస్తున్న కాపు నేతలు ఈసారి పదవులు లేకుండా పోవడానికి జనసేన కారణమని చెప్పక తప్పదు. ఎందుకంటే మంత్రివర్గం కూర్పులో కాపు సామాజికవర్గానికి చెందిన ముగ్గురికి పదవులు లభించాయి. అందులో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నిమ్మల రామానాయుడు, నెల్లూరుకు చెందిన నారాయణ, శ్రీకాకుళం జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడులకు మాత్రమే దక్కాయి. వాసంశెట్టి సుభాష్ కు లభించినా శెట్టి బలిజ కావడంతో కాపులు పరిగణనలోకి తీసుకోరు తూర్పు గోదావరి జిల్లా టీడీపీలో సీనియర్ నేతలు లేరంటే లేరని కాదు. చాలా మంది ఉన్నారు. నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వేగేళ్ల జోగేశ్వరరావు వంటి వారు ఉన్నప్పటికీ వారికి మంత్రి పదవులు దక్కలేదు. జనసేనకు చెందిన పవన్ కల్యాణ్, కందుల దుర్గేష్ వంటి వారికి పదవులు లభించడంతో ఇక టీడీపీలో కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రి పదవులు ఇవ్వలేకపోయారు. ఇక నామినేటెడ్ పదవుల విషయంలోనూ తూర్పు గోదావరి జిల్లాలో జనసేనలో ఉన్న కాపు నేతలకే ప్రాధాన్యత దక్కుతుండటంతో కొంత టీడీపీ నేతల్లో అసహనం వ్యక్తమవుతుంది. టీడీపీలో కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం తమకు పదవులు రావని నేతలు డిసైడ్ అయ్యారు. ఒకరకంగా చెప్పాలంటే తూర్పు గోదావరి జిల్లాను జనసేనకు రాసిచ్చినట్లే కనపడుతుందని ఒక టీడీపీ సీనియర్ నేత వ్యాఖ్యానించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది.

పవన్ కల్యాణ్ సూచించిన వారికే తూర్పు గోదావరి జిల్లాలో నామినేటెడ్ పదవుల నుంచి అన్ని రకాల పదవులు లభిస్తుండటంతో ఇక అటు వైపు చూడటం కూడా వృథా అని నేతలు భావించే పరిస్థితికి వచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తూర్పు గోదావరి జిల్లాలో ప్రభావితం చేయగలనేత పవన్ కల్యాణ్ అని భావించి జనసేనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు తూర్పు గోదావరి జిల్లాలోని టీడీపీ నేతలు సైకిల్ ఎక్కి రాజకీయంగా ప్రయాణించడం కంటే గాజు గ్లాసు పట్టుకోవడం మంచిదన్న నిర్ణయానికి వచ్చారు. ఒకప్పుడు కంచుకోటగా... తూర్పు గోదావరి జిల్లా అంటే ఒకప్పుడు టీడీపీకి కంచుకోట. బలమైన ఓటు బ్యాంకు కూడా ఉంది. కేవలం కాపు సామాజికవర్గమే కాకుండా ఆ జిల్లాలో ఉన్న బీసీలతో పాటు మిగిలిన సామాజికవర్గం నుంచి కూడా ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీకి అండగా నిలిచింది.

అలాంటి చోట గత ఏడాది కాలం నుంచి టీడీపీ నేతల్లోనూ క్యాడర్ లోనూ నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. కొందరు నేతలు బహిరంగంగానే బయటపడుతున్నప్పటికీ మరికొందరు మాత్రం లోలోపల మదనపడుతున్నారు. అధికారంలో ఉండేందుకు ఇంకా నాలుగేళ్లు సమయం ఉండటంతో వేచి చూద్దామని ధోరణిలో మరికొందరు నేతలున్నారు. అందుకే తమ రాజకీయ భవిష్యత్ ను గోదారిలో కలపవద్దంటూ పార్టీ నేతలు అధినాయకత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# మహానాడులో అంతా చినబాబుదే



**హైదరాబాద్ పెన్ పవర్:** కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహానాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్పూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు.

**పదవులు తెచ్చే వేదిక**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకిచెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ హయాంలో మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి వారు కూడా టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# పోలీస్ స్టేషన్ కు బారికేడ్ల వితరణ

**హైదరాబాద్ పెన్ పవర్:** పట్టణంలోని పట్టణ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్ లకు భారతి సిమెంట్ కంపెనీకి చెందిన 20 బారికేడ్లను వితరణగా అందించారు. బుధం –రం ఎమ్మిగనూరు పట్టణం లోని శ్రీ సాయి రాఘవేంద్ర ట్రేడర్స్ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, టెక్నికల్ హెడ్ ఓబుల్ రెడ్డి, కరణం దేవేంద్ర రెడ్డి, కర్నూలు జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఇక్బాల్, టెక్నికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ ,పట్టణ సీఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్సై శ్రీనివాసులు కలసి బారికేడ్లను ప్రారం భించారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతి సిమెంట్ తరపున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదాల నివారించే చర్యలో భాగంగా బారికేడ్లను వితరణగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 భారీ బారికేడ్లను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి 5 భారికేడ్లను వితరణగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు .ఈ బార్కెట్ల వల్ల ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు రఘునాథ్, శివప్రసాద్, భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంత్‌కు రూ. 30లక్షల ఫైన్.. కారణమిదే..!

- లక్నో జట్టు స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్‌కు భారీ జరిమానా
- ఈ సీజన్‌లో నియమావళిని మూడోసారి ఉల్లంఘించిన ఎల్ఎస్‌జీ
- ఇంపాక్ట్ ప్లేయర్ సహా లక్నో ప్లేయర్లు అందరికీ రూ. 12 లక్షల చొప్పున ఫైన్



**హైదరాబాద్ పెన్ పవర్:** మంగళవారం రాత్రి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) కెప్టెన్ రిషబ్ పంత్‌కు రూ. 30 లక్షల ఫైన్ పడింది. లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడమే ఇందుకు కారణం. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు బీసీసీఐ జరిమానా వేసింది. ఇంపాక్ట్ ప్లేయర్ సహా లక్నో ప్లేయర్లు అందరికీ రూ. 12 లక్షల చొప్పున జరిమానా విధించింది. ఈ సీజన్‌లో నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొంది. అందుకే జట్టు కెప్టెన్ అయిన పంత్‌కు రూ. 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగతా ఆటగాళ్లకు రూ. 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు. కాగా, నిన్నటి హై స్కోరింగ్ మ్యాచ్‌లో బెంగళూరు జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. కానీ, ఆర్సీబీ ఈ భారీ లక్ష్యాన్ని నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి, మరో ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఎల్ఎస్‌జీ సారథి రిషబ్ పంత్ అజేయ శతకం చేసినా తమ జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతడు 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. కానీ ఆర్సీబీ కెప్టెన్ జితేశ్ శర్మ 85 పరుగుల అద్భుత ఇన్నింగ్స్ తో లక్నో జట్టుకు విజయాన్ని దూరం చేశాడు. ఈ సీజన్‌ను లక్నో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంతో ముగించింది. 14 మ్యాచులాడిన ఆ జట్టు 6 విజయాలు మాత్రమే నమోదు చేసింది. మరోవైపు ఆర్సీబీ ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లి, క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. గురువారం చండీఘడ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో రాయల్ ఛాలెంజర్స్ తలపడనుంది.

# ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్.. ఫ్రీగా లైవ్ స్ట్రీమింగ్ ఎందులో చూడాలంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. మరో 25 రోజుల్లో ఈ మెగా సిరీస్ ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా టీమిండియాకు ఇదే తొలిసారి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించిన భారత జట్టు ఆడుతున్న తొలి సిరీస్ ఇదే. ఈ సిరీస్ కు ఇప్పటికే భారత టెస్ట్ జట్టును బీసీసీఐ శనివారం (మే 24) ప్రకటించింది. భారత ఏ జట్టు ఇంగ్లాండ్ తో ప్రస్తుతం 2 మ్యాచ్ ల అనధికారిక టెస్ట్ ఆడడానికి సిద్ధమైంది. మరోవైపు ఇంగ్లాండ్ ఇటీవలే జింబాబ్వే జట్టుతో ఏకైక టెస్ట్ ముగించుకుంది. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. మరోవైపు బెన్ స్టోక్స్ కెప్టెన్సీలో ఇంగ్లాండ్ జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. ఇటీవలే ఆ జట్టులోని ఆటగాళ్లు సూపర్ ఫామ్ లో ఉండడంతో సిరీస్ గెలవాలని గట్టి పట్టుదలతో ఉన్నారు.

**ఫ్రీ లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ చూడాలంటే..?**

భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ను టీవీల్లో స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఇక లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ లో చూడొచ్చు. ప్రస్తుతం ఐపీఎల్ హక్కులను సొంతం చేసుకున్న జియోహాట్‌స్టార్.. టెస్ట్ సిరీస్ డిజిటల్ హక్కులను సైతం సొంతం చేసుకుంది. క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ చెబుతూ జియో హాట్ స్టార్ భారత్- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే సిరీస్ ను ఫ్రీ గా స్ట్రీమింగ్ చేయనుంది. భారత కాలమాన ప్రకారం 5 టెస్ట్ మ్యాచ్ లన్నీ మధ్యాహ్నం 3:30 నిమిషాలకు ప్రారంభమవుతాయి.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

# ఇంగ్లాండ్ ప్లేయింగ్ 11లో బట్లర్, జాక్స్.. గుజరాత్, ముంబై జట్ల పరిస్థితి ఏంటి..





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వన్డే సిరీస్ గురువారం (మే 29) నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్ లో భాగంగా మొత్తం మూడు వన్డేలకు ఇంగ్లాండ్ ఆతిధ్యమిస్తుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, కార్డిఫ్‌లోని సోఫియా గార్డెన్స్, లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వరుసగా మూడు వన్డేలకు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రేపు జరగనున్న మ్యాచ్ కు ఇంగ్లాండ్ బుధవారం (మే 28) ప్లేయింగ్ 11 ప్రకటించింది. ఇంగ్లాండ్ తుది జట్టులో మాజీ కెప్టెన్ జోస్ బట్లర్ తో పాటు.. ఆల్ రౌండర్ విల్ జాక్స్ చోటు దక్కించుకున్నారు. బట్లర్ ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున 500 పైగా పరుగులు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ జట్టులో విల్ జాక్స్ కీలక ప్లేయర్. వీరిద్దరూ దేశం తరపున ఆడడం కోసం ఐపీఎల్ వదిలి ఇంగ్లాండ్ వెళ్లిపోయారు. దీంతో రెండు జట్లు కాస్త బలహీనంగా మారాయి. ముఖ్యంగా బట్లర్ లేకపోవడం గుజరాత్ టైటాన్స్ కు భారీ దెబ్బ. బట్లర్ స్థానంలో శ్రీలంక వికెట్ కీపర్ బ్యాటర్ కుశాల్ మెండీస్ ఇప్పటికే గుజరాత్ జట్టులో చేరాడు. బట్లర్ స్థానంలో మెండీస్ రావడం ఖాయమైపోయింది. మెండీస్ వికెట్ కీపర్ కావడం అతనికి కలిసి రానుంది.

విల్ జాక్స్ స్థానంలో ముంబై ఇండియన్స్ జానీ బెయిర్ స్టోను నియమించుకుంది. ఈ ఇంగ్లాండ్ మాజీ ఓపెనర్ రూ. 5.25 కోట్ల రూపాయలకు ముంబై జట్టులో చేరనున్నాడు. ఆసక్తికర విషయం ఏమిటంటే.. గుజరాత్, ముంబై జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్నాయి. శుక్రవారం (మే 30) అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. బట్లర్ లేని లోటును కుశాల్ మెండీస్.. అదేవిధంగా జాక్స్ లేని లోటును బెయిర్ స్టో ఎలా తీరుస్తారో చూడాలి. వెస్టిండీస్ తో తొలి వన్డేకు ఇంగ్లాండ్ జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, బ్రైడాన్ కార్స్, బెన్ డకెట్, టామ్ హార్ట్లీ, విల్ జాక్స్, సాకిబ్ మహమూద్, జేమీ ఓవర్టన్, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్, జో రూట్, జేమీ స్మిత్, ల్యూక్ వుడ్

# రఫ్ఫాడిస్తున్న రాయ్ లక్ష్మీ



రాయ్ లక్ష్మీ అలియాస్ రత్తాలు ప్రస్తుతానికి సోషల్ మీడియా ప్రమోషన్స్ తో సరిపెట్టుకుంటోంది. గత కొంతకాలంగా రాయ్ లక్ష్మీ షేర్ చేస్తున్న ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా మరోసారి రత్తాలు ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. లక్ష్మీ రాయ్ బ్లూ అండ్ బ్లూ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. ఈ బ్యూటీ అందాల ఆరబోతకు ఎంతమాత్రం వెనకాడదు. చుట్టూ కొండలు, మధ్యలో స్విమ్మింగ్ పూల్, అక్కడ రాయ్ లక్ష్మీ ఫోజులు... ఇది చూడగానే రత్తాలు తగ్గేట్టే లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మెగాస్టార్ ఖైదీ నంబర్ 150 లో రత్తాలు పాట చాలా పాపులరైంది. కానీ ఇటీవల లక్ష్మీరాయ్ కి సరైన అవకాశాల్లేవ్. కొన్ని సినిమాల్లో నటిస్తోంది. కానీ వాటికి సంబంధించిన అప్ డేట్లు ఏవీ రాలేదు. బాలీవుడ్ లో %-%ఆఫీసర్ అర్జున్ సింగ్- ఐపీఎస్ బ్యాచ్ 2000%-% అనే చిత్రంలో ఐటెమ్ నంబర్ లో ఆడిపాడింది. అలాగే ఝాన్సీ- సిండ్రెల్లా- ఆనంద భైరవి అనే చిత్రాలు సెట్స్ పై ఉన్నాయని ప్రచారం సాగింది. కానీ వీటిలో ఏది రిలీజవుతోంది .. ఏ మూవీ మధ్యలో ఆగిపోయింది? అనే దానిపై ఇంకా క్లారిటీ లేదు. ప్రస్తుతానికి రాయ్ లక్ష్మీ తనదైన శైలిలో ఆస్వాదనల్లో మునిగి తేల్తోంది.



రుక్మిణి వసంత్ తాజా చిత్రాలు తప్పక చూడండి



చంద్రుడిలా మెరిసిపోతున్న మీనాక్షి ప్రతి డ్రెస్ సొంతం

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com